ప్రతి అక్షరం ప్రజాహితం
RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com
నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సంపుటి - 02 సంచిక -153 పేజీలు - 08 వెల - 04/-
ఆదివారం 23 మార్చి 2025

# డీలిమిటేషన్ పాతికేళ్ళు వద్దు

## అఖిలపక్ష భేటీలో తమిళనాడు సీఎం స్టాలిన్

డీలిమిటేషన్‌కు తాము వ్యతిరేకం కాదు

## దక్షిణాదికి అన్యాయం చేయొద్దు

- అలా చేస్తే లోక్‌సభలో ప్రాతినిధ్యం తగ్గుతుంది
- అక్కడ మన వాణి వినిపించడం కష్టం
- ప్రజామోదం లేని నిర్ణయాలు జరుగుతాయి
- విద్యార్థులకు అవకాశాలు దక్కకుండా పోతాయి
- రైతులకు గిట్టుబాటు ధర రాదు
- నిధుల కోసమూ పోరాటం చేయాల్సిందే
- ప్రజాస్వామ్యంలో ప్రజలకు అధికారం ఉండదు
- అఖిలపక్ష భేటీలో తమిళనాడు సీఎం స్టాలిన్
- సమావేశానికి హాజరైన పినరయి విజయన్,
- రేవంత్, కేటీర్, భగవంత్‌మాన్, డీకే శివకుమార్
- అన్ని పార్టీల అభిప్రాయాలు సేకరించిన స్టాలిన్
- కేంద్రానికి నివేదిక అందిస్తామని వెల్లడి


2లో

బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దక్షిణాది రాష్ట్రాలను అణచివేయాలని చూస్తోందని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఆరోపించారు. తాజాగా డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలను రాజకీయంగా సమాధి చేసేందుకు రెడీ అయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హోటల్‌లో డీఎంకే పార్టీ ఏర్పాటు చేసిన సదస్సులో దక్షిణాది రాష్ట్రాల సీఎంలతో పాటు ఉత్తరాది నేతలు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ భేటీకి తెలంగాణ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ మల్లు రవి, బీఆర్ఎస్ నుంచి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ఎంపీ రవిచంద్ర, మాజీ ఎంపీ వినోద్ కుమార్ హాజరయ్యారు. పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ మన్, కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితరులు వచ్చారు.





## దక్షిణాదిలో సీట్లు తగ్గకుండా చూడండి

### ప్రధాని మోడీకి మాజీ సిఎం జగన్ లేఖ



అమరావతి,ఆంధ్ర ప్రగతి మార్చి 22: డీలిమిటేషన్ పై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లేఖ రాశారు. దక్షణాది రాష్టాల్రకు సీట్ల సంఖ్యలో తగ్గింపు లేకుండా చూడాలని లేఖలో ప్రధానిని కోరారు. 2026లో జరిగే డీలిమిటేషన్ పై దక్షిణాది రాష్టాల్ల్రో ఆందోళన ఉంది.. తమ రాష్టాల్ల్రో నియోజకవర్గాలు తగ్గుతాయనే చర్చ ఆందోళన కలిగిస్తోంది.. గత 15 ఏళ్లలో దక్షిణాది రాష్టాల్ల్రో జనాభా తగ్గింది. మిగతాది 2లో...

## పోసానినికి బెయిల్..

### జైల్ నుంచి విడుదల




గుంటూరు,ఆంధ్ర ప్రగతి మార్చి 22: చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, నారా లోకేష్‌ల మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో పోసాని కృష్ణమురళి అరెస్ట్ అయి, గత కొన్ని రోజుల నుంచి ఆయన గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. శుక్రవారం ఆయనకు గుంటూరులోని సీఐడీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో శనివారం ఆయన జైలు నుంచి విడుదల అయ్యారు. వైసీపీ నేత అంబటి రాంబాబు జైలు వద్దకు వెళ్లారు. జైలు నుంచి బయటకు వచ్చిన పోసానికి స్వాగతం పలికారు. ఆ తర్వాత పోసాని తన కుటు-ంబసభ్యులతో కలిసి కారులో అక్కడినుంచి వెళ్లిపోయారు. మిగతాది 2లో...

## త్వరలోనే దేవాలయ పాలకమండళ్లు

### వ్యవసాయ మార్కెట్ కమిటీలపైనా దృష్టి


### కసరత్తు చేస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు



అమరావతి,ఆంధ్ర ప్రగతి మార్చి 22: ఆంధప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే రెండు దఫాలుగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసింది.. కూటమిలో భాగస్వాములైన తెలుగుదేశం, జనసేన, బీజేపీ నేతలకు వివిధ నామినేటెడ్ పోస్టులు కట్టబెట్టారు.. ఇక, మూడో జాబితాలో మరికొన్ని కీలక పోస్టులను భర్తీ చేసేందుకు కసరత్తు చేస్తోంది సర్కార్.. దేవాలయాల పాలక మండళ్లపై కసరత్తు పూర్తి చేశారు.. 222 మార్కెట్ యార్డ్ కమిటీల జాబితా సిద్ధం అవుతోందని సమాచారం. చైర్మన్ పదవులకు 2 నుంచి 3 పేర్ల ప్రతిపాదనలు రాగా.. ఈ వారంలో పదవుల భర్తీకి సన్నాహాలు సాగుతున్నాయి.. మిగతా2లో...

## హిందీరచయిత వికె శుక్లాకు జ్ఞానపీఠ్

### తొలిసారి ఛత్తీస్‌ఘఢ్ రచయితకు అవార్డు



న్యూఢిల్లీ,ఆంధ్ర ప్రగతి మార్చి 22::ప్రముఖ హిందీ రచయిత వినోద్ కుమార్ శుక్లాకు శనివారం భారతదేశపు అత్యున్నత సాహిత్య గౌరవం జ్ఞానపీఠ్ అవార్డుకు ఎంపికయ్యారు. 59వ జ్ఞానపీఠ్ అవార్డు శుక్లాని వరించింది. ఛత్తీస్‌గఢ్ నుంచి తొలిసారిగా ఈ అవార్డునను అందుకున్న వ్యక్తిగా నిలిచారు. మిగతాది 2లో...

## ఆర్థిక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

### ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో ఆర్థిక శాఖ స్థితిగతులపై చర్చ

### కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై అధికారులతో సమీక్ష

### కేంద్రం నుంచి నిధులు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకోవాలన్న చంద్రబాబు




అమరావతి,ఆంధ్ర ప్రగతి మార్చి 22: రాష్ట్ర ఆర్థిక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, ఆర్థిక శాఖలో నెలకొన్న పరిస్థితులపై ఆయన చర్చించారు.కేంద్ర ప్రాయోజిత పథకాలు, కేంద్రం నుంచి రావలసిన నిధులపై అధికారులతో సమీక్షించారు. కేంద్రంలోని వివిధ శాఖల నుంచి రావలసిన నిధులు సత్వరం పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.కేంద్ర పథకాలకు సంబంధించి అవసరమైన సమగ్ర సమాచారాన్ని అందించి, నిధులు సకాలంలో విడుదల అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. కేంద్ర పథకాలకు సంబంధించి ఐదు శాఖల నిధులు రావాల్సి ఉందని అధికారులు తెలియజేశారు. మిగతాది 2లో...

## నీటి నిల్వలతో బంగారు భవిత

### రాష్ట్రవ్యాప్తంగా ఫామ్ పాండ్స్ నిర్మాణానికి శ్రీకారం

### పూడిచెర్ల గ్రామంలో ఫాంపాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

### అభివృద్ధి కోసం ప్రజలు కూడా కలసి రావాలన్న పవన్ కళ్యాణ్



రాష్ట్ర వ్యాప్తంగా 1.55 లక్షల ఫారం పాండ్ నిర్మాణంలో భాగంగా ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో రైతు రాజన్న పొలంలో ఫాంపాండ్ నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భూమి పూజ చేశారు. అనంతరం పూడిచెర్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. జాతీయ ఉపాధి హామీ పథకానికి ప్రధానంగా కావాల్సింది కష్టపడి పనిచేయడమే అని తెలిపారు.


2లో

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# నీటి నిల్వలతో బంగారు భవిత

కర్నూలు,ఆంధ్ర ప్రగతి మార్చి 22:
దేశం మొత్తం ఇప్పుడు ఏపీ వైపు చూస్తోందని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. కష్ట సమయంలో కూటమిని గెలిపించారని.. 175 సీట్లలో 164 సీట్లు కూటమికి ఇచ్చారన్నారు. ఎన్డీయే కూటమిని 21 ఎంపీ స్థానాల్లో గెలిపించారని తెలిపారు. ఏపీ వ్యాప్తంగా పల్లె పండుగ విజయవంతం కావడానికి అనుభవజ్ఞుడైన చంద్రబాబే కారణమన్నారు. రాష్ట్రం బాగుండాలని సీఎం చంద్రబాబు కోరుకుంటారని.. ముఖ్యమంత్రి స్ఫూర్తితోనే తాను పనిచేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలను పటిష్ఠం చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆయన నాయకత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. గెలుపులోనే మనుషులను లెక్కించం.. కష్ట సమయంలోనూ ఎలా ఉన్నారనే చూస్తాం. కష్ట సమయంలో బలంగా నిలబడినందునే విజయం సాధించాం. ఈ విజయం రాష్ట్ర ప్రజలు, యువత, మహిళలకు దక్కుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.55 లక్షల ఫారం పాండ్ నిర్మాణంలో భాగంగా ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో రైతు రాజన్న పొలంలో ఫాంపాండ్ నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భూమి పూజ చేశారు. అనంతరం పూడిచెర్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. జాతీయ ఉపాధి హామీ పథకానికి ప్రధానంగా కావాల్సింది కష్టపడి పనిచేయడమే అని తెలిపారు. రాయలసీమలో నీటి కష్టాలు అధికంగా ఉండేదన్నారు. భారీ వర్షాలు పడితే నీటి నిల్వ సౌకర్యం రాయలసీమ లో లేదన్నారు. మే నెలలోపు లక్షా 55 వేల నీటి కుంటలు పూర్తి కావాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. వర్షాల సమయంలో లక్షా 55 వేల నీటి కుంటలు నిండితే ఒక టీఎంసీ నీళ్లు వస్తాయన్నారు. శ్రీకృష్ణదేవరాయలు చెప్పినట్లు- రాయలసీమ రతనాల సీమ అవ్వాలన్నారు. అభివృద్ధి కొందరికే పరిమితం కాదని.. అందరికీ కావాలన్నారు. ఒకే రోజు 13326 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. పని చేసే సత్తా ఉందని.. పని కోసం దిశానిర్దేశర చేసే ఏ స్వార్థం లేని వ్యక్తులు కావాలన్నారు. రాష్ట్రం బాగుండాలని సీఎం కోరుకున్న విధంగా.. ఆయనను ప్రేరణగా తీసుకుని తనకు ఇచ్చిన శాఖలను బలంగా చేయాలని ఒకే రోజు 13326 గ్రామసభలు నిర్వహించి.. అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనుల జాబితాను రూపొందించి ప్రపంచ రికార్డు సాధించామన్నారు. పంచాయతీరాజ్ పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చేందుకు మంత్రివర్గం పరిపాలనా సంస్కరణలను ఆమోదించిందన్నారు. గ్రామీణ ప్రజల జీవితాన్ని మెరుగుపరిచేందుకు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో 52.92 లక్షల కుటుంబాల్లో 97.44 లక్షల మందికి ఉపాధి కూలీలకు స్వగ్రామాల్లో ఉపాధి కల్పించామన్నారు. ఈ పథకం కింద రూ.9.5 కోట్లు- ఖర్చు చేసినట్లు చెప్పారు. ప్రజలకు ఉపాధి ఆర్థికత స్థిరత్వం కల్పించేందుకు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఒక అడుగు ముందే ఉంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో 4వేల పైచిలుకు రోడ్లు మాత్రమే నిర్మించారని, ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల్లోనే దాదాపు 4వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరిగింది. రూ.1600 కోట్ల వ్యయంతో రోడ్లను నిర్మించినట్లు- చెప్పారు. 100 మందికిపైగా ఉన్న గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించామన్నారు. గిరిజన గ్రామాల్లో విద్యుత్, తాగునీరుతో పాటు మౌలిక వసతులు కల్పించినట్లు- తెలిపారు. లక్షా 55 వేల పంట కుంటలు నిండితే మనకు ఇబ్బంది ఉండదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. రాయలసీమ రతనాల సీమ కావాలి.. అభివృద్ధి కొందరికే కాకుండా అందరికి కావాలని తెలిపారు. అభివృద్ధిలో చంద్రబాబు నాయకత్వంలో ముందడుగు వేస్తున్నాం.. 16 వేల కోట్లతో 4 వేల కిలోమీటర్ల రోడ్లు నిర్మించాం.. ఇజ్రాయెల్ ప్రపంచానికే డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీ ఇచ్చింది.. నీటి కుంటలు సద్వినియోగం చేసుకుంటే పెద్ద ప్రాజెక్టులు వచ్చే వరకు వినియోగించుకోవాలి.. నా ఫారంలో నీటికుంటలు తవ్వుకున్నాను.. పాలేకర్ వ్యవసాయ విధానం అనుసరించాలి.. సగటు రైతులా మాట్లాడుతున్నాను.. ఉపాధి దొరక్కపోతే, సినిమాల్లో ఛాన్స్ ఇవ్వకుంటే నేను నర్సరీలో పని చేయాలనుకున్నానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇక, రైతు కష్టపడతాడు, సరైన వనరులు ఉపయోగించుకోకుంటే కష్టం వృథా అవుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ అన్నారు. నేను హిందూ ధర్మం గురించి మాట్లాడినంత మాత్రాన ఇతర మతాలు ఇబ్బంది పడేలా మాట్లాడను..





అసమానతలను వెతుక్కోను, అందరూ సమానంగా ఉండాలని కోరుకుంటా.. సనాతన ధర్మాన్ని పాటిస్తాను, అన్ని మతాలను గౌరవిస్తా అని ఆయన చెప్పుకొచ్చారు. అలాగే, కర్నూలు ఎయిర్ పోర్ట్ కి ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి పేరు పెడతామన్నారు. ఇక, బుడగ జంగాలకు కుల సర్టిఫికెట్ ఇవ్వడం లేదు.. అసెంబ్లీలో కూడా ప్రస్తావించాను.. త్వరలోనే వారికి న్యాయం చేస్తాను అని వెల్లడించారు. నందికొట్కూరు నియోజకవర్గం కొణిదెల గ్రామాన్ని దత్తత తీసుకుంటానని గతంలో చెప్పాను.. నా ట్రస్ట్ ద్వారా రూ.50 లక్షలు ఇస్తా.. ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలు కొణిదెల గ్రామంలో అమలు చేస్తా.. ప్రతి జిల్లా, ప్రతి నియోజకవర్గంలో పర్యటిస్తా.. టెంట్ వేసి అక్కడే రెండు మూడు రోజులు ఉంటాను అని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. కర్నూలు జిల్లాలో రూ.75 కోట్లతో 117 కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం చేశాం. జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా 98 శాతం రోడ్ల నిర్మాణం పూర్తయింది. నీటిని నిల్వ చేసుకోగలిగితే ఎలాంటి సమస్య ఉండదు. వర్షాలు రాగానే పంట కుంటలు నిండేలా ప్రణాళికలు చేస్తాం. గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలను పట్టించుకున్న పాపాన పోలేదు. వాటిని పూర్తిగా నిర్వీర్యం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ కింద సొంత గ్రామాల్లోనే పనులు కల్పించాం. ఉపాధిహామీ కింద ఇప్పటి వరకు రూ.9,597 కోట్లు- ఖర్చు చేశాం. ప్రజలకు ఉపాధి, ఆర్థిక స్థిరత్వం కల్పించాలనేది కూటమి ప్రభుత్వం లక్ష్యం. వంద మందికిపైగా నివసిస్తున్న గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించాం. విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతులకు నిధులు కేటాయించాం అని పవన్ అన్నారు.



# డీలిమిటేషన్ పాతికేళ్ళు వద్దు

చెన్నై,ఆంధ్ర ప్రగతి మార్చి 22:
బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దక్షిణాది రాష్ట్రాలను అణచివేయాలని చూస్తోందని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఆరోపించారు. కేటాయింపుల నుంచి విపత్తు సాయం దాకా అన్నింటా వివక్ష ఉందని మండిపడ్డారు. తాజాగా డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలను రాజకీయంగా సమాధి చేసేందుకు రెడీ అయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హెూటల్‌లో డీఎంకే పార్టీ ఏర్పాటు చేసిన సదస్సులో దక్షిణాది రాష్ట్రాల సీఎంలతో పాటు ఉత్తరాది నేతలు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ భేటీకి తెలంగాణ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ మల్లు రవి, బీఆర్ఎస్ నుంచి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ఎంపీ రవిచంద్ర, మాజీ ఎంపీ వినోద్ కుమార్ హాజరయ్యారు. పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ మన్, కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితరులు వచ్చారు. ఈ సమావేశంలో సీఎం స్టాలిన్ ప్రారంభ ఉపన్యాసం చేస్తూ.. అన్ని వర్గాల ప్రజల పోరాట ఫలితంగా దేశం ఏర్పడిందన్నారు. భారత సమాఖ్యను కాపాడటానికి ఇది ముఖ్యమైన రోజు అని.. ఈ రోజు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. డీలిమిటేషన్ సొంత దేశంలో వారిని శక్తిహీనులుగా చేస్తుందన్నారు. మన సంస్కృతి, గుర్తింపు, ప్రగతి, సామాజిక న్యాయం ప్రమాదంలో పడుతుందన్నారు. ఇది సంఖ్యల గురించి కాదు.. ఇది అధికారం గురించి అని పేర్కొన్నారు. మన రాష్ట్రాలకు సంబంధించి ఇతరులు నిర్ణయం తీసుకుంటున్నారని.. అది రాష్ట్ర ప్రజల ఉనికి లేకుండా చేస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు మనం ఐక్యంగా ఉన్నామని.. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ దక్షిణాది రాష్ట్రాలను తీవ్రంగా దెబ్బతీస్తోందని స్టాలిన్ అన్నారు. ప్రస్తుత జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్నిర్మాణం ఆమోదయోగ్యం కాదన్నారు. దీంతో దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయ మనుగడే ఉండదన్నారు. కేంద్రం సూచనలు పాటించి జనాభా నియంత్రణ చేసిన సౌత్ రాష్ట్రాలకు కేంద్రం ఇస్తున్న షాక్ ఇదన్నారు. మంచి మనం చేస్తే.. దానికి మనల్ని కేంద్రం శిక్షించేందుకు పావులను కదుపుతున్నదని అన్నారు.. దీనికి అంగీకరిస్తే ఇక కేంద్రం చెప్పినట్లే మనం అంతా తల ఊపాల్సిందేనని అన్నారు.. దీనిపై అందరి అభిప్రాయాలను తీసుకుని కేంద్రానికి సూచనలు ఇచ్చేందుకే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు స్టాలిన్ స్పష్టం చేశారు.

నియోజకవర్గ పునర్విభజన న్యాయబద్ధంగా జరిగే వరకూ తమ పోరాటం ఆగదని సీఎం స్టాలిన్ అన్నారు. ప్రస్తుత జనాభా ప్రాతిపదికన నియోజకవర్గ పునర్విభజన జరగకూడదనిచ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ఏ చర్యనూ తాము వ్యతిరేకించట్లేదన్నారు. ఇది న్యాయమైన రాజకీయ ప్రాతినిధ్యాన్ని ప్రభావితం చేయకూడదని, ఈ నిరసన నియోజక పునర్విభజనకు వ్యతిరేకంగా కాదన్నారు. న్యాయబద్ధంగా పునర్విభజన జరగాలని స్టాలిన్ చెప్పారు. దీని కోసం రాజకీయ, న్యాయ నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా తీర్మానాన్ని ప్రతిపాదించారు. సమావేశానికి హాజరైన ప్రతినిధులు అంతా దీనికి ఆమోదం తెలిపారు. కాగా, ఈ సమావేశంలో తమిళనాడు, ఏపీ, తెలంగాణ, కర్నాటక, కేరళ, పంజాబ్, ఒడిశా రాష్ట్రాలకు సంబంధించిన 14 మంది రాజకీయ నేతలు పాల్గొన్నారు. ఏపీ నుంచి ఒక్క పార్టీ కూడా తమ ప్రతినిధులను పంపలేదు.. అలాగే బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా ఈ సమావేశానికి దూరంగా ఉన్నారు.

## ఆర్థిక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

(మొదటి పేజి తరువాయి)

కేంద్రంతో సంప్రదింపులు జరిపి, ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా నిధులు రాబట్టాలని చంద్రబాబు సూచించారు. ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ సమీక్షకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ సెక్రటరీ రోనాల్డ్ రోస్ హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, సీఎంవో అధికారులు పాల్గొన్నారు.

## దక్షిణాదిలో సీట్లు తగ్గకుండా చూడండి

(మొదటి పేజి తరువాయి)

గతంలో కేంద్రం ఇచ్చిన జనాభా నియంత్రణ పిలుపు మేరకు ఈ తగ్గుదల కనిపించింది.. ఇప్పుడు జనాభా లెక్కల ప్రకారం డిలిమినేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు భాగస్వామ్యం తగ్గుతుంది.. అందుకే జనాభా లెక్కల ప్రకారం ఈ డీలిమిటేషన్ లేకుండా చూడాలి అని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పుకొచ్చారు. అయితే, పార్లమెంటు-లో తీసుకునే విధాన నిర్ణయాలలో అన్ని రాష్ట్రాలకు సమాన భాగస్వామ్యం కల్పించేలా ఉండాలి అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. అందుకే దక్షిణాదిన సీట్ల తగ్గింపు లేకుండా చూడాలని చెప్పారు. ఇక, అప్పుడే జాతీయ విధాన రూపకల్పనలో అన్ని రాష్ట్రాలకు సరైన భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు. ఈ కోణంలో ఆలోచించి డీలిమిటేషన్ చేపట్టాలని కోరుకుంటు-న్నాను అని జగన్ లేఖలో వెల్లడించారు.

## పోసానినికి బెయిల్..జైల్ నుంచి విడుదల

(మొదటి పేజి తరువాయి)

కాగా, మార్చి 23వ తేదీ వరకు పోసాని రిమాండ్‌లో ఉండాల్సి ఉంది. సీఐడీ అధికారులు ఒక రోజు ఆయన్ని కస్టడీలోకి తీసుకుని విచారించారు. మరోసారి తమకు విచారణ నిమిత్తం అప్పగించాలని కోర్టును కోరారు. కానీ, ఈ లూపే కోర్టు ఆయనకు బెయిల్ ఇచ్చింది. గుంటూరులోని సీఐడీ కోర్టు పోసానికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయల చొప్పున ఇద్దరు వ్యక్తులతోపాటు-సొంత పూచీకత్తు సమర్పించాలని ఆదేశించింది. చార్జిషీటు- దాఖలు చేసే వరకు గుంటూరు సీఐడీ రీజినల్ ఆఫీసులో రెండు వారాలకోసారి హాజరు కావాలని షరతు పెట్టింది. పోలీసులు పిలిచినప్పుడు వచ్చి విచారణకు సహకరించాలని ఆదేశించింది. అయితే, పోసానిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వ్యాప్తంగా చాలా చోట్ల కేసులు నమోదు అయి ఉన్నాయి. బెయిల్ మంజూరు అయిన తర్వాత కూడా ఆయన విడుదలపై ఉత్కంఠ నెలకొని ఉండింది. కోర్టు బెయిల్ మంజూరు చేసినా.. ఏ జిల్లా నుంచి అయినా పోలీసులు వచ్చి పీటీ వారెంట్‌తో పోసానిని మరోసారి అదుపులోకి తీసుకుంటారా? అన్న అనుమానం కూడా ఉండింది. కానీ, ఆ ఉత్కంఠకు తెరపడి, పోసాని విడుదలయ్యారు. పోసాని కృష్ణమురళిపై గతంలో అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. చిత్ర పరిశ్రమపై అసభ్యకరమైన కామెంట్లు చేశాడంటూ ఆయనపై స్థానికులు కేసు పెట్టారు. పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిబ్రవరి 26వ తేదీన ఆయన్ని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. రాయదుర్గం మైహోం భుజా అపార్ట్‌మెంట్స్‌లో ఉంటు-న్న ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు. తర్వాత ఓబులవారిపల్లెకు తీసుకెళ్లారు. కోర్టులో హాజరుపరిచారు. ఫిబ్రవరి 26 నుంచి మార్చి 22 వరకు ఆయన పోలీసుల అదుపులోనే ఉన్నారు.

## త్వరలోనే దేవాలయ పాలకమండళ్లు

(మొదటి పేజి తరువాయి)

రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల పాలక మండళ్లను భర్తీ చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది సర్కార్.. ఇప్పటికే పాలకమండళ్ల నియామకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్దకు పూర్తిస్తాయి నివేదిక వెళ్లగా.. తెలుగుదేశంతో పాటు- బీజేపీ, జనసేన పార్టీలిచ్చిన సిఫార్సుల జాబితా కూడా చంద్రబాబు వద్దకు చేరిందని సమాచారం.. ఈసారి మొత్తం 21 ప్రముఖ ఆలయాలకు పాలకమండళ్లను నియమించనున్నారు.. దేవాలయ కమిటీ- చైర్మన్ తో పాటు- సభ్యులను కూడా నియమించేందుకు రంగం సిద్ధం అవుతోంది..మరోవైపు.. వ్యవసాయ మార్కెట్ కమిటీలను నియమించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తిస్థాయి కసరత్తు చేస్తున్నారు.. ఏప్రిల్ మొదటి వారంలోగా మార్కెట్ యార్డ్ చైర్మన్ల నియామకాలను చేపట్టేందుకు కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు.. ఇప్పటికే మార్కెట్ కమిటీ-ల నియామకాలకు సంబంధించిన ప్రక్రియ మొదలు అయ్యింది.. ప్రతి జిల్లా నుంచి నివేదికలు తెప్పించుకుంటోంది అధిష్టానం.. రిజర్వేషన్ల ఆధారంగా పదవులను భర్తీ చేయబోతున్నారు.. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఓసీలకు సమ న్యాయం జరిగేలా సీఎం చంద్రబాబు కసరత్తు చేస్తున్నారట.. జిల్లాల వారీగా రిజర్వేషన్లకు సంబంధించిన నివేదికలు కూడా సీఎం దగ్గరకు చేరాయట.. మహిళలకు కూడా అగ్రి కల్చరల్ మార్కెట్ కమిటీ- చైర్మన్లతో పాటు- డైరెక్టర్ల పదవులు దక్కే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది.. మొత్తంగా పదవుల కోసం ప్రయత్నాలు చేస్తున్న కొందరు నేతలకు.. ఈ దఫాలు పదవులు దక్కనున్నాయి..

## హిందీరచయిత వికె శుక్లాకు జ్ఞానపీఠ్

(మొదటి పేజి తరువాయి)

88 ఏళ్ల శుక్లా కథా రచయిత, కవి, వ్యాసకర్తగా ప్రసిద్ధి చెందారు. ఈ అవార్డును అందుకున్న 12వ హిందీ రచయితగా శుక్లా నిలిచారు. ఈ అవార్డుతో పాటు రూ. 11 లక్షల నగదు బహుమతి, సరస్వతి కాంస్య విగ్రహం, ప్రశంసా పత్రాన్ని ఇస్తారు. ప్రముఖ కథకురాలు, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత ప్రతిభా రే అధ్యక్షతన జరిగిన జ్ఞానపీఠ్ ఎంపిక కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నునంచి ఈ అవార్డు అందుకున్న మొదటి రచయిత వినోద్ కుమార్ శుక్లా. హిందీ సాహిత్యం, సృజనాత్మక, విలక్షణమైన రచనా శైలికి ఆయన చేసిన అత్యుత్తమ కృషికి ఈ గౌరవాన్ని ప్రదానం చేస్తున్నాము' అని కమిటీ- ఓ ప్రకటనలో తెలిపింది. విలక్షణమైన భాషా నిర్మాణం, భావోద్వేగ రచనలకు పేరుగాంచిన శుక్లా 1999లో తన 'దీవార్ మే ఏక్ ఖిర్కీ రహతి థీ' పుస్తకానికి సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. 1961లో స్థాపించబడిన జ్ఞానపీఠ్ అవార్డును మొదట మలయాళ కవి జి. శంకర కురుప్‌కు 1965లో 'ఒడక్కుళల్' అనే కవితా సంకలనం కోసం ఇచ్చారు.

## మేకిన్ ఇండియాతో ఊదరగొట్టిన మోడీ

### తయారీ రంగం పూర్తిగా నిర్వీర్యం - ఎక్స్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే



న్యూఢిల్లీఆంధ్ర ప్రగతి మార్చి 22:
మేక్ ఇన్ ఇండియా పథకం కేవలం పబ్లిసిటీ కోసమేనని మోడీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. భారత్‌ని ప్రపంచ తయారీ కేంద్రంగా మారుస్తామన్న హామీ బిజెపి ఇప్పటికీ నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. '2014లో భారత్‌ని గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తయారుచేస్తానని 10 హామీలిచ్చింది. వాటిల్లో బిజెపి ఏవీ నెరవేర్చలేదు. బిజెపి మేక్ ఇన్ ఇండియా అనే స్కీమ్‌ని డెలివరీ కంటే ప్రచారానికే ప్రాధాన్యతనిస్తుందనడానికి ఒక క్లాసిక్ ఉదాహరణ' అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మోడీ హయాంలోనే భారత్ తయారీ రంగంలో ఉపాధి, తయారీ వాటా మరింత దిగజారిందని ఖర్గే విమర్శించారు. పిఎస్‌యులు అమ్ముడవుతున్నాయి. ఎంఎస్‌ఎంఇలు ఇబ్బందులెదుర్కొంటున్నాయి. అధికార యంత్రాంగంలో అడ్డంకులు నిత్యకృత్యంగా మారాయి. భారతీయ ఎంటర్‌ప్రెన్యూర్స్ విదేశాలకు వెళ్లి అక్కడ కంపెనీలు ఏర్పాటు- చేస్తున్నారు. దీంతో ఎగుమతులు పతనమవుతున్నాయి అని ఖర్గే ఆరోపించారు. గుర్తించిన 14 ప్రభుత్వ రంగాల్ని ప్రయివేటీకరణ చేసిన తర్వాత 12 రంగాలు ముందుకు సాగడంలో విఫలమైన తర్వాత కూడా.. 1.97 లక్షల కోట్ల విలువైన పిఎల్‌ఐ (పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్)ని ప్రయివేటీ-కరణకే ప్రభుత్వం మొగ్గుచూపుతుందా? దీనికి సంబంధించి ఫేజ్ 1 ముగించిందా? గత 50 ఏళ్లలో లేనంతగా భారత్ ఎగుమతుల వాటా ఇప్పుడెందుకు కనిష్టస్థాయికి పడిపోయింది? అని ఖర్గే మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యుపిఎ హయాంలో చరిత్రలో గుర్తుండిపోయే విధంగా భారత్ వేగంగా అభివృద్ధి చెందిదనేది వాస్తవం. నిజమైన ఆత్మనిర్భర్ భారత్ కాంగ్రెస్ హయాంలోనే ఉందని మోడీ గ్రహించొచ్చు అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు మీడియా నివేదికలను కూడా పోస్టుకు జత చేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 23 మార్చి 2025

## రాయలసీమ కరువు, వలసల శాశ్వత పరిష్కారం సిద్దేశ్వరం వద్ద కృష్ణానదిపై

# తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మించడమే

**- జాతీయ ఉపాధి హామీ పథకం రైతులకు అనుసంధానం చేసి వ్యవసాయ కూలీల సమస్య పరిష్కరించాలి.**

**- నేనూ పవన్ కళ్యాణ్ అభిమానినే - ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

**ఆంధ్ర ప్రగతి ఓర్వకల్లు మార్చి 22:** రాయలసీమ కరువు, వలసలకు శాశ్వత పరిష్కారం కోసం నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం వద్ద కృష్ణానదిపై తీగల వంతెన ( ఐ కానిక్ బ్రిడ్జి ) బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేపట్టడమే పరిష్కారం అని, ఒక్క సెంటు భూమి కూడా భూసేకరణ చేయాల్సిన అవసరం లేదని, ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుతూ సిద్దేశ్వరం వద్ద కృష్ణానదిపై 167 %ఖ% జాతీయ రహదారి మంజూరు చేసి ఐ కానిక్ బ్రిడ్జి మంజూరు కూడా చేసిందని, ఈ తీగల వంతెన వల్ల రాయలసీమకు ఎలాంటి ఉపయోగం లేదని, తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మిస్తే బహుళ ప్రయోజనం కలుగుతుందని, అక్కడ సుమారు 60 %ువీజ% ల నీరు నిలిచి రాయలసీమ ప్రాజెక్టులకు నీరు అందుతుందని వాటి నిర్మాణం కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్రంపై వత్తిడి పెట్టి కృషి చేయాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. శనివారం నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం పూడిచర్ల గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ




పథకం ద్వారా రైతులకు పంట నీటి కుంటల కార్యక్రమంను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ రైతులు నిరంతరం చాలా కష్టపడి ముందుకు సాగుతున్నారని, వ్యవసాయంలో లాభం రాలేదని వాటిని వదిలిపోయే మనస్తత్వం రైతులది కాదని, వ్యాపారస్థులు ఇక్కడ లాభం రాలేదని ఇతర వ్యాపారం వైపు వెళతారని ఆమె అన్నారు.
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లు రైతు పక్షపాతిగా పాలన చేస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.
కొన్ని విషయాలు ప్రభుత్వం దృష్టికి, మీ దృష్టికి తెస్తున్నానని గ్రామాల్లోని రైతులకు వ్యసాయ పనుల్లో కూలీల సమస్య అధికంగా ఉందని, ఉపాధి హామీ పథకం వల్లే ఈ సమస్య ఏర్పడిందని, ఉపాధి హామీ పథకం రైతులకు అనుసంధానం చేసి 50% రైతు భరించేలా, 50% ఉపాధి నిధుల భరోసా కల్పిస్తే వ్యవసాయ కూలీల సమస్య రైతులకు తగ్గుతుందన్నారు.
గత వైసీపీ పాలనలో వేధింపులు, దాడులు, అక్రమ కేసులతో అనేక ఇబ్బందులు పడ్డామని, ఇప్పుడు మన టైమ్ వచ్చిందని, గత వైసీపీ లో లాగా కక్ష్యలకు కాకుండా గ్రామాల సమగ్రాభివృద్ధికి ఉమ్మడి ప్రభుత్వం కృషి చేద్దాం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

### సార్ నేనూ మీ ఫ్యాన్స్ నే.

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్న బహిరంగ సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ సార్ మిమ్మల్ని చూసిన ఆనందంలో మీ అభిమానులు మా ఉపన్యాసం వినరని బైరెడ్డి శబరి అనగానే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి మేడం వాళ్ళు అభిమానులు కాదు దేశ భక్తులు అని మీరు మాట్లాడండి వారు వింటారు అనగానే సార్ నేనూ మీ ఫ్యాన్స్ నే నేను ఎం బి బి



ఎస్ మొదటి ఏడాది చదువుతున్న కాలేజీలో కొందరు వచ్చి మీ అభిమాన హీరో ఎవరు అని అడుగగా నా అభిమాన సినీ హీరో పవన్ కళ్యాణ్ అనగానే 100 మందికి పైగా విద్యార్థులు చుట్టూ ముట్టి ఆనందం వ్యక్తం చేశారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గుర్తు చేసుకున్నారు.

---

## ఎన్నికల ప్రక్రియ బలోపేతానికి సూచనలు, సలహాలు అందజేయండి

**జిల్లాలో పటిష్టమైన ఓటర్ల జాబితాకు కృషి -కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజకుమారి గణియా**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 22:** జిల్లాలో ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేయడానికి చట్టానికి అనుగుణంగా సూచనలు, సలహాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. డిఆర్ఓ రామునాయక్, డోన్ ఆర్డీఓ నరసింహులు,కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జయపసాద్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులైన కాంగ్రెస్ పార్టీ తరపున సయ్యద్ రియాజ్ బాషా, వైయస్సార్సీపి తరఫున సాయిరాం రెడ్డి, టిడిపి తరఫున శివరామిరెడ్డి, బిజెపి తరఫున కసెట్టి చంద్రశేఖర్, సిపిఐ తరఫున నరసింహులు, జనసేన పార్టీ తరఫున రవికుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం సూచించిన ప్రజా



ప్రాతినిధ్య చట్టం 1950, 1951 ప్రకారం ఓటర్ల నమోదు నియమాలు, ఎన్నికల నిర్వహణ, ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలు (ఈసీఐ వెబ్సైట్లో అందుబాటులో ఉన్న) అంశాలపై అన్ని జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీల నుంచి సూచనలు సలహాలు అందజేయాల్సి ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియ గురించి ఈఆర్వో, డిఈఓల స్థాయిలో పరిష్కారం గాని ఏవైనా సమస్యలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం అన్ని జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీల నుండి సూచనలు ఆహ్వానిస్తోందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు అనుసరించి జిల్లాలో పటిష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను తప్పనిసరిగా నియమించుకోవాలన్నారు. అలాగే పోలింగ్ బూతు లెవెల్ మరియు గ్రామస్థాయిలలో సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యలను దృష్టికి తీసుకురావాలని కోరారు. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికల నిర్వహించడానికి బలమైన మరియు పారదర్శక ఎన్నికల ప్రక్రియ ఏర్పాటు కోసం రాజకీయ పార్టీలన్నీ తమ వంతు సహకారం అందించాలన్నారు. జిల్లాలో ఎన్నికల పటిష్ట నిర్వహణకు సూచనలు సలహాలు అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. 1200 పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను విభజన, పోలింగ్ కేంద్ర భవనాల మార్పు, పోలింగ్ కేంద్రాలలో సమస్యల గుర్తింపు, బిఎల్ఏల మార్పు తదితర రాజకీయ పార్టీల ప్రతినిధులు సూచించిన అంశాలపై కలెక్టర్ చర్యలు తీసుకుంటామన్నారు.

---

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తల దరఖాస్తులను

# త్వరితగతిన పరిష్కరించండి

**జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 22:** సింగల్ డిస్క్ విధానం క్రింద జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు కోసం ఔత్సాహిక పారిశ్రామికల వేత్తల నుండి వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ యం.జవహర్ బాబు, పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు



కోసం మొత్తం 22 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 18 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని ఇంకా 4 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. పరిశీలనలో ఉన్న దరఖాస్తులు అన్నిటిపైన నిర్దిష్ట గడువులోపు తగిన పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీ, పావలవడ్డీ, విద్యుత్, సేల్ టాక్స్, తదితర రాయితీల క్రింద జిల్లాలో ఉత్పాదన, సేవా




రంగాల్లోని 32 యూనిట్లకు మొత్తం 1.83 కోట్ల విలువైన రాయితీ లబ్ధి చేకూరిందన్నారు. నూతనంగా ప్రవేశపెట్టిన పారిశ్రామిక విధానముల ఆచరణ కొరకు విడుదల చేసిన విధి విధానాలను వివరించి, నూతన పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అంతకుముందు సింగిల్ డెస్క్ విధానం క్రింద గడచిన త్రైమాస కాలంలో అందిన ధరఖాస్తుల పరిష్కారం, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహనికి వివిధ రాయితీల మంజూరు అంశాలపై సమీక్షించారు.

---

# పేదరికాన్ని నిర్మూలించడమే పి4 విధాన లక్ష్యం

**పెట్టుబడిదారులు ముందుకు రావాలి - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 22:-** పేదరికాన్ని నిర్మూలించడమే పీ-4 (ప్రభుత్వ-ప్రైవేట్-ప్రజల-భాగస్వామ్య) వ్యవస్థ లక్ష్యమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ లో భాగంగా పేదరిక నిర్మూలనకు పి4 (ప్రభుత్వ- ప్రైవేటు-ప్రజల-భాగస్వామ్య) విధానంపై చర్చ, అభిప్రాయ సేకరణపై సమావేశం నిర్వహించారు. డిఆర్ఓ రామునాయక్, సిపిఓ వేణుగోపాల్, జిల్లా అధికారులు, ఎంపీటీసీలు జడ్పిటిసిలు, ఇతర ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, ఎన్జీఓ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ లో భాగంగా పేదరిక నిర్మూలనకు పి4 విధాన కార్యచరణ ప్రణాళిక రూపకల్పనకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంస్థల ప్రతినిధుల నుండి అభిప్రాయాలు సేకరిస్తున్నామని తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని చక్కటి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి ఉగాది పండుగ రోజు లాంఛనంగా ప్రారంభిస్తారన్నారు. ఇందుకోసం రాబోయే ఐదు సంవత్సరాలలో జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ఏ విధంగా ముందుకు తీసుకెళ్లగలమో అన్న అంశాలపై అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గతంలో మండల, నియోజకవర్గ, జిల్లా అభివృద్ధి ప్రణాళికలను ప్రభుత్వానికి నివేదించడం జరిగిందన్నారు. జిల్లా అభివృద్ధిలో ఆర్థిక, ఆర్థికేతర అంశాలు ఉంటాయని.... ఆర్థిక అంశాలలో పి4 విధానాన్ని ప్రవేశపెట్టి జిల్లాను అభివృద్ధి చేయాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన అన్నారు. సమాజంలో పేదలు, నిరుపేదలు, మధ్యతరగతి, ఉన్నత వర్గాలవారు ఉంటారని... అట్టడుగున ఉన్న 10 శాతం నిరుపేదలను ఉన్నత స్థాయిలో ఉన్న 20 శాతం సంపన్నులు వ్యక్తిగతంగా కాని, కుటుంబ పరంగా, సామాజిక పరంగా ఏ విధంగా సహాయ సహకారాలు అందించగలరో సంబంధిత వ్యక్తులు/సంస్థలు ముందుకు వస్తే పి4






విధానంలో భాగస్వాములను చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 5.97 లక్షల కుటుంబాలలో 20 లక్షల మంది జనాభా నివసిస్తున్నారని, ఇందులో 15 లక్షలు గ్రామీణ ప్రాంతాలలో, 5 లక్షల జనాభా పట్టణ ప్రాంతాలలో ఉన్నారన్నారు. సచివాలయ సెక్రెటరీ, వార్డ్ అమెనిటి సెక్రటరీలతో కుటుంబ సభ్యుల అంగీకారం తీసుకొని అన్ని కుటుంబాలను సర్వే నిర్వహించి 4.5 లక్షల కుటుంబాలు పేదరికంలో ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ సర్వేలో గతంలో తీసుకున్న ఏ ప్రభుత్వ పథకం రద్దు కాదని, కొత్త స్కీములో అర్హత ఉంటే కచ్చితంగా చేరుస్తామని ప్రజలలో వున్న అపోహలన్నీ తొలగించి సర్వే చేపట్టామన్నారు. చేపట్టిన సర్వేను సామాజిక ఆడిట్ నిర్వహించి సంబంధిత డేటాను ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. జిల్లాలో టూరిజం పరంగా చారిత్రాత్మక దేవాలయాలు ఉన్నాయని, జాతీయ రహదారులు, పరిశ్రమలు, ఔషధ విలువల భూములు, మినరల్స్, లైమ్ స్టోన్, తదితర వనరులు అపారంగా ఉన్నాయని వీటన్నిటిని ఆర్థికంగా మలుచుకొని జిల్లా వృద్ధిరేటును గణనీయంగా పెంచాలన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. సిద్దేశ్వరంలో 10 ఎకరాలు హెల్త్ రిసార్ట్స్ నిర్మాణాలకు, పాణ్యం జాతీయ రహదారిలో 5 ఎకరాలు పర్యాటకులను ఆకర్షించే రీతిలో సౌకర్యాలు కల్పించడం, నంద్యాల పట్టణంలో స్టార్, బడ్జెట్ హొటళ్ల నిర్మాణానికి పెట్టుబడిదారులు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. పచ్చర్ల, బైర్లూటీ ప్రాంతాలను ఏకో టూరిజముగా అభివృద్ధి చేయడంతో పాటు రిసార్ట్స్ ను కూడా ఏర్పాటు చేసి ఇందులో 700 మంది చెంచు గిరిజనులకే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. స్థానికంగా ఉపాధి పెరిగి కుటుంబానికి ఉపయోగపడేలా ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశలో ఉండాలన్నారు. పిల్లలలో నైపుణ్యాన్ని పెంపొందించడం, మౌలిక వసతులు పెంచడం, పరిశ్రమలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను తీసుకురావడంతో పాటు చిరుధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా పి4 విధానంలో భాగస్వాములు కావాలని జిల్లా యంత్రాంగం ఆహ్వానిస్తుందన్నారు. ఈ పి4 విధానాన్ని రాబోయే ఐదు సంవత్సరాలలో పటిష్టంగా అమలు పరిచి రాష్ట్రంలోనే నంద్యాల జిల్లా ప్రథమ స్థానంలో వుంచేందుకు సహకరించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లాలో అపార వనరులు ఉన్నాయని ఇటీవలే నలమల అటవీ ప్రాంతంలో పండించే నన్నారి వేర్లతో షరబత్ ను ప్రారంభించి ఢిల్లీ స్థాయికి తీసుకెళ్లామన్న సంఘటనను కలెక్టర్ గుర్తు చేశారు. అనంతరం పేదరిక నిర్మూలన, ఉద్యోగాల సృష్టి, నైపుణ్యత పెంపు, రైతు సాధికారత, త్రాగునీటి రక్షణ, వరల్డ్ క్లాసు ఇన్ఫ్రాస్ట్రక్చర్, స్వచ్ఛ ఏపీ, మానవ వనరుల వినియోగం, శక్తి వనరుల నిర్వహణ, సాంకేతిక జ్ఞానం పెంపు తదితర పది సూత్రాల అనుసంధానంతో అభివృద్ధిపై అభిప్రాయాలు సేకరించారు. పట్టణ ప్రముఖులు రావినూతుల వరప్రసాద్, ప్రభాకర్, రవికుమార్, మురళీధర్ రెడ్డి, రామచంద్రారెడ్డి తదితర వ్యక్తులు పి4 విధానంపై అభిప్రాయాలు వెల్లుబుచ్చారు. అలాగే జిల్లా అధికారులు రాబోయే ఐదు సంవత్సరాలలో వృద్ధిరేటును పెంచే అంశాలపై వివరించారు.

---

## పంట నీటి కుంటలను నిర్మించి

# సద్వినియోగం చేసుకోండి

**జిల్లాలో దాదాపు 3 వేల నీటి కుంటల ఏర్పాటుకు శ్రీకారం**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 22:-** పంటకు అవసరమయ్యే నీటిని నీటి కుంటల ద్వారా సమకూర్చుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రైతులను సూచించారు. శనివారం ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా నీటి కుంటల ప్రారంభిస్తున్న సందర్భంగా మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పంట నీటి కుంటల కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. డ్వామా పిడి వెంకటసుబ్బయ్య తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాల్లో నీటి కుంటలను ఏర్పాటు చేసుకొని పంటలకు అవసరమయ్యే నీటిని నీటి కుంటల ద్వారా సమకూర్చుకోవాలని రైతులను సూచించారు. నీటి గుంటల కింద కూరగాయల సాగును కూడా చేపట్టవచ్చున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నీటి కుంటలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో నంద్యాల జిల్లాలో 3 వేల వరకు నీటి కుంటలు ఏర్పాటు చేసే దిశగా లక్ష్యాన్ని నిర్దేశించారన్నారు. జిల్లాలో 1/3 వంతు భూములు ఉపరితళంగా ఉండడం, ఆర్ఓఎఫ్ఆర్ భూములు ఉన్న కారణంగా కమ్యూనిటీ ఫామ్ పాండ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో జిల్లాలోని రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జిల్లాలో 3 మీటర్ల నుండి 25 మీటర్ల లోతు వరకు నీటి సాంద్రత ఉన్న గ్రామాలు ఉన్నందున మార్చి, ఏప్రిల్, మే మాసాల్లో పెద్ద ఎత్తున నీటి కుంటలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులకు హాజరయ్యే వేతనదారులు కూడా ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉదయాన్నే పనులకు త్వరగా వచ్చి ఉ.11 గంటల లోపు ముగించుకొని వెళ్లేలా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉపాధి హామీ వేతనదారులకు ప్రభుత్వం నుండి రావాలసిన సహాయ, సహకారాలు అందుతాయని కలెక్టర్ తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ల సూచనల మేరకు ఉపాధి హామీ పనులు సక్రమంగా పూర్తి చేసిన వారికి రోజుకు మూడు వందల రూపాయల వరకు వేతనం రావడం జరుగుతుందన్నారు.

# ఖజానా శాఖ సంచాలకులు మోహన్ రావు సమీక్ష.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 22: ఉమ్మడి కర్నూలు జిల్లాలో నిర్వహించిన వార్షిక తనిఖీ కార్యక్రమంలో భాగంగా ఖజానా శాఖ సంచాలకులు యన్. మోహన్ రావు విచ్చేసి వివిధ అంశాలను సమీక్షించారు. వార్షిక తనిఖీ ప్రక్రియలో భాగంగా ట్రేజరీ నిర్వహణ, అకౌంటింగ్ విధానాలు, పింఛన్ వ్యవస్థ మరియు ఇతర నిధుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ట్రేజరీ అధికారులతో సమావేశమై విధానపరమైన సూచనలు, మార్గదర్శకాలను అందించారు. ప్రభుత్వ నిధుల పారదర్శకతను మెరుగుపరచడం, కార్యాలయ విధుల్లో ఆధునిక సాంకేతికత వినియోగాన్ని పెంచడం మరియు లావాదేవీల వేగాన్ని పెంచేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తనిఖీ అనంతరం, డైరెక్టర్ అనూహ్యంగా నంద్యాల సబ్ ట్రేజరీ కార్యాలయాన్ని కూడా సందర్శించారు. అక్కడి అధికారులతో సమావేశమై కార్యాచరణను సమీక్షించారు. సబ్






ట్రేజరీ లో విధుల నిర్వహణ, పింఛన్ చెల్లింపులు, ప్రభుత్వ ఉద్యోగుల జీత భత్యాల వ్యవస్థ నిర్వహణ తదితర విషయాలను పరిశీలించి, అధికారులకు పలు మార్గదర్శకాలను అందించారు. మరియు జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి జిల్లా ఖజానా కార్యాలయ భవన స్థల కేటాయింపు విషయమై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూలు మరియు నంద్యాల జిల్లా ఖజాన మరియు గణాంక అధికారులు బి. రామచంద్రరావు, శ్రీమతి యం. లక్ష్మిదేవి, డిటిఏ తనిఖీ అధికారులు సోమయాజులు మరియు వారి టీం, నంద్యాల జిల్లా సహాయ సంచాలకులు యస్. అన్వర్ హుశ్శేన్, సి. హెచ్. శ్రీనివాసులు, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు. డైరెక్టర్ ఆకస్మిక తనిఖీతో అధికారులకు కొత్త ఉత్సాహం లభించిందని, ట్రేజరీ సేవలను మరింత మెరుగుపరిచే దిశగా కార్యాచరణ చేపడతామని ఖజానా ఉద్యోగులు తెలిపారు.

# ఎస్ఆర్బిసి కాల్వ కోతకు గురైన పట్టించుకోని అధికారులు.





ఆంధ్ర ప్రగతి పాణ్యం మార్చి 22: పాణ్యం మండలం లో శ్రీశైలం కుడి గట్టు కాలువ సైడ్ కు ఎస్సార్ బీసీ కాలువలు సైడ్ బెడ్ లు పగిలి పోవడం వలన కోతకు గురి అవడం వలన కింద ఉన్న గ్రామ రైతులకు నీరు అందడం లేదు ఈ విషయం పై ఫీల్డ్ అధికారులు పట్టించుకోవడం లేదు, కాలువ ఆనుకొని ఉన్న పొలాలకు నీరు చేరాలని ఎలాంటి అనుమతులు లేకుండా ఎక్కడ పడితే అక్కడ నీరు కాలువ నీళ్లు ముందుకు వెళ్లకుండా అడ్డుగా ఇసుక సంచులు, రాళ్లు, ఇలాంటి వి అడ్డుగా వేసి కింద ఉన్న గ్రామలా రైతులపొలాలకు నీరు అందకుండా ఉన్నది వీటివలన సైడ్ బెడ్లు పగిలిపోయి మట్టి కొట్టుకుపోతున్నది. రైతుకు గిట్టుబాటు ధర లేక వేసిన పంటలు పండక రైతులు అప్పులు చేసుకొని చేసిన అప్పు చెల్లించలేక చాలామంది రైతులు ఆత్మహత్య లు చేసుకుంటున్నారు. కావున వెంటనే అధికారులు వెంటనే స్పందించి మరమ్మాత్తులు చేపట్టాలని కోరుతున్నాం.

# జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు అవగాహన.

ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ మార్చి 22: నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో సంబంధిత పోలీసు అధికారుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లతో రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఈ క్రింది సూచనలను పాటించాలని వారికి తెలియజేశారు.

1. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ , వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలు, ఇన్సూరెన్స్ మొదలగునవి తప్పనిసరిగా ఉంచుకోవాలి.
2. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణం చేయడం, డ్రైవర్ కు ఇరు ప్రక్కన ప్రయాణికులను కూర్చోబెట్టుకుని ఆటో డ్రైవ్ చేయడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, కావున ప్రజలు ఓకే ఆటోలో ఎక్కువమంది ప్రయాణించడం మానుకోవాలని, డ్రైవర్ కు ఇరుపక్కల కూర్చుని ప్రయాణించడం వలన ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రహించాలి.



3. ప్రయాణీకులతో మర్యాదగా ప్రవర్తించండి.
4. రోడ్డు భద్రత నిబంధనలు మరియు ట్రాఫిక్ నియమాలను పాటించండి.
5. అంబులెన్స్ మరియు పోలీసు కాన్వాయ్‌కు దారి ఇవ్వండి.
6. ర్యాష్ డ్రైవింగ్‌ను నివారించండి.
7. మద్యం సేవించి వాహనాలు నడుపరాదు.
8. ఆటోలో ట్రైనింగ్ చేయనప్పుడు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించండి.



9. ప్రయాణికులు వెళ్ళుటకు మరియు వాహనాల రాకపోకలకు ఆటంకం లేకుండా మీ ఆటోలను పార్క్ చేసుకోవాలి.
10. వివిధ పట్టణాలలో ఆటోలకు ట్రాఫిక్ నంబర్‌ను తప్పనిసరిగా ఉండేవిదంగా చూసుకోవాలి.
11. రహదారి ప్రమాదాలు ఎక్కువగా మానవ తప్పిదములు జరగటం వలన మరణాలు అంగవైకల్యాలు సంభవిస్తున్నాయని కావున ప్రతి ఒక్కరూ వేగం వద్దు ప్రాణం వద్దు అనే విషయాన్ని గ్రహించి సురక్షితంగా గమ్యం చేరాలని పోలీసు అదికారులు తెలియజేశారు.

# భాధితురాలికి పీఎం రిలీఫ్ ఫండ్ రూ. 3 లక్షలు పంపిణీ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మార్చి 22: నంద్యాల పట్టణంలోని బాలసుబ్బయ్యతోట ప్రాంతానికి చెందిన గడికారి దేవి అను వివాహిత మహిళ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రి ఖర్చు నిమిత్తం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని వారి కుటుంబ సభ్యులు సంప్రదించడంతో ఎంపీ వెంటనే స్పందించి ప్రధానమంత్రి సహాయనిధి ద్వారా రూ. 3 లక్షలు మంజూరు చేయించి నేరుగా భాధితురాలి బ్యాంక్ అకౌంట్ కు పీఎం రిలీఫ్ ఫండ్ నిధులు రూ. 3 లక్షలు శనివారం జమచేయడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు. తమ కష్టాలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి విన్నవించిన వెంటనే స్పందించి ప్రధాన మంత్రి సహాయ నిధి నుంచి నిధులు మంజూరు చేయించి మాకు సహాయం సహకారం అందించిన ఎంపీ శబరమ్మకు ధన్యవాదములు తెలిపినట్లు భాదిత కుటుంబ సభ్యులు తెలిపారు.



# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో జరుగుతున్న అవినీతిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపట్టాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 22:** నంద్యాల పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో చలానా మామూళ్ల పేరుతో జరుగుతున్న అవినీతిపై జిల్లా ఎస్పీ సమగ్ర విచారణ జరిపించి అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సీపీఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ అన్నారు.

ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని ట్రాఫిక్




పోలీస్ స్టేషన్లో అధికారులు నిబంధనల చలానా పేరుతో మామూళ్ల వసూలు చేస్తుండడం జరుగుతుందని పైకి మాత్రం కఠినంగా నిబంధనలను అమలు పరుస్తున్నామని చెప్పడము బాధాకరమైన విషయం గతంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మీద కథనాలు ఎప్పుడు రాలేదని ఒక కానిస్టేబుల్ వ్యాపారాలు చేస్తున్న వారిని బెదిరించి మామూళ్ల వసూలు చేస్తున్నాడం గమనించి సిపిఐ నాయకులు జిల్లా ఉన్నదానికార్లకు తెలియపరచగా అతన్ని ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడం జరిగిందని తెలిపారు. ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్తా గారు ట్రాఫిక్ నిబంధనలు పేరుతో ప్రజలను భయభ్రాంతులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేయడము జరుగుతుందని నేను మోనార్క్ ని నేను ఎవరి మాట వినను అంటూనే మరోపక్క తన స్టేషన్ పరిధిలో ఉన్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో జరుగుతున్న అవినీతిపై ఏమాత్రం సమాధానం చెప్తారని ఆటో స్టిక్కర్లపై దోపిడీ చలానా రూపంలో అవినీతి అందులో ఇతనికి భాగస్వామి ఉంటుందని భావిస్తున్నామని వెంటనే ఉన్నత పోలీసు అధికారులు ట్రాఫిక్ స్టేషన్లో జరుగుతున్న అవినీతి చలాన్ రూపంలో దోపిడీలపై సమగ్ర విచారణ జరిపించి అవినీతికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఈ సందర్భంగా పై నాయకులు హెచ్చరించారు.

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని వినతి పత్రం.

**-డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు వినతి పత్రం ఇచ్చిన ఏపీ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బిర్రు ప్రతాపరెడ్డి, తూముకుంట ప్రతాపరెడ్డి.**

ఆంధ్ర ప్రగతి ఓర్వకల్లు మార్చి 22: పాణ్యం నియోజకవర్గము పూడిచర్ల గ్రామానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసి వినతి పత్రం సమర్పించామని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష , కార్యదర్శులు బిర్రు ప్రతాపరెడ్డి, తూముకుంట ప్రతాప్ రెడ్డిలు తెలుపుతూ.. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పదిలం కావాలని, అమర వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలవాలి. భారత స్వాతంత్ర్య పోరాటంలో తొలి వీరులలో ఒకరైన నరసింహారెడ్డి చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని, అలాగే కర్నూలు ఎయిర్‌పోర్ట్‌కు ఆయన పేరు పెట్టాలని కోరుతూ, ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కు వినతిపత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బ్రిటిష్ పాలకుల దమనకాండను ఎదుర్కొని తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన మహానీయుడు. అలాంటి వ్యక్తిత్వాన్ని మన భవిష్యత్ తరాలకు చేరువ చేయడం మన బాధ్యత" అని పేర్కొన్నారు. ఈ వినతిపత్రం సమర్పణలో నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి, పాణ్యం శాసన సభ్యురాలు గౌరు చరితారెడ్డి లు, రెడ్డి సంఘం ప్రతినిధులు, వివిధ రాజకీయ, సామాజిక నాయకులు, చరిత్ర ప్రేమికులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అభ్యర్థనను స్వీకరించి తగిన చర్యలు తీసుకుంటుందని సంఘం సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో స్కూల్, కాలేజీలలో రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన.





ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ మార్చి 22: నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు మరియు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి మంద. జావళి సూచనలతో నంద్యాల ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలోని సుమారు 200 మంది విద్యార్థులతో రామకృష్ణ డిగ్రీ కాలేజ్ నందు మరియు సంకల్ప స్కూల్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా గారు మాట్లాడుతూ పిల్లలకు రోడ్డు భద్రత యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం మరియు చిన్నప్పటి నుండే ట్రాఫిక్ నియమాలను పాటించేలా ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని.

చిన్నతనం నుండే విలువలను ముందుగానే నేర్పించడం వల్ల భవిష్యత్తులో బాధ్యతాయుతమైన ప్రవర్తనతో జీవిస్తారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులలో అవగాహన పెంచుకోవడానికి మరియు ట్రాఫిక్ నియమాలను శ్రద్ధగా పాటించేలా ప్రోత్సహించడానికి కూడా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుంది.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్ల కలిగే పరిణామాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కొత్త జరిమానాలకు సంబంధించిన కరపత్రాలను కూడా పంపిణీ చేశారు.

సమాజంలో సురక్షితమైన రహదారి అలవాట్లను ప్రోత్సహించడం ద్వారా రహదారి ప్రమాదాలు నివారించవచ్చునని తెలియజేశారు.

# పోలీస్ సిబ్బందికి ఎలాంటి ప్రమాదం జరగకుండా రేడియం జాకెట్ల పంపిణీ.

**-జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ మార్చి 22: నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా నంద్యాల జిల్లాలో రాత్రి వేళలో ప్రజల ప్రాణాలకు మరియు ఆస్తులకు రక్షణ కల్పిస్తూ నిరంతరం గస్తీ నిర్వహిస్తున్న పోలీస్ బ్లూ కోర్స్ సిబ్బందికి ఎలాంటి రహదారి ప్రమాదాలు జరగకుండా రక్షణ కొరకు బ్లూ కలర్ రేడియం జాకెట్స్ ను పంపిణీ చేయడం జరిగింది. హైవేలలో ఏదైనా రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడు పోలీసు సిబ్బంది సహాయ చర్యలలో నిమగ్నం కావడం వల్ల ఇతర వాహనాల నుండి వారి రక్షణ కొరకు హైవే పెట్రోలింగ్ సిబ్బందికి ఆరెంజ్ కలర్ రేడియం జాకెట్స్ ను పంపిణీ చేయడం జరిగింది. నంద్యాల జిల్లాలో 24/7 ఎలాంటి చట్ట వ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని సమాచారం వచ్చిన వెంటనే రాత్రి వేళలో రైట్స్ చేయుటకు మరియు రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ కొరకు క్యూఆర్టీ సిబ్బందికి గ్రీన్ కలర్ రేడియం జాకెట్స్ ను అందజేయడం జరిగింది. నంద్యాల జిల్లాలో దొంగతనాలు, హత్యాలు, ఆత్మహత్యలు ఇలా ఏ నేరం జరిగిన ముద్దాయిలను కనిపెట్టి వారికి శిక్ష పడే విధంగా చేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న క్లూస్ టీం సిబ్బందికి ఎల్లో కలర్ కేడియం జాకెట్స్ ను అందజేయడం జరిగింది. పైన వివరించిన సిబ్బందికి రాత్రి వేళలో మరియు విధులు నిర్వహిస్తున్నప్పుడు ఎలాంటి అపాయాలు, ఆటంకాలు కలగకుండా ఉండడం కొరకు మరియు త్వరగా వారిని గుర్తించడం కొరకు ఈ రేడియం జాకెట్స్ ను పంపిణీ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలియజేశారు.



# జగన్.. ఎస్సీ వర్గీకరణపై మీ వైఖరేంటి?

## మంద కృష్ణ మాదిగ డిమాండ్



గుంటూరు(తూర్పు)ఆంధ్ర ప్రగతి : , ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగ న్ బహిరంగంగా వెల్లడించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. వర్గీకరణను వైసీపీ ఒక సామాజిక న్యాయంగా చూస్తోందా? లేక దళితుల మధ్య చిచ్చుగా భావిస్తోందా? అని నిలదీశారు. ఇటీవల ఏపీ శాసనసభలో వర్గీకరణ అంశంపై జరిగిన చర్చపై తన వైఖరిని చెప్పదలుచుకొంటే నేరుగా జగనే చెప్పాలని స్పష్టం చేశారు. కీలకమైన వర్గీకరణ బిల్లుపై ఇప్పటి వరకు జగన్ మాట్లాడలేదని, కనీసం అసెంబ్లీకి కూడా రాకపోవడం చూస్తే మాదిగలపై ఆయనకు ఉన్న చిత్తశుద్ధి ఏమిటో తేటతెల్లం అవుతోందన్నారు. వైసీపీలో మాలల ఆధిపత్యం కోసం మాదిగలను జగన్ అణగదొక్కుతున్నారని అన్నారు. గుంటూరులో శనివారం మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ.. జగన్ వైఖరిపై ధ్వజమెత్తారు.

"మాజీ మంత్రి ఆదిమూలపు సురేశ్‌తో మీరు రాసిన స్క్రిప్ట్ ని చదివించారా? అన్న అనుమానం కలుగుతోంది. ఎస్సీ వర్గీకరణని ఓ చిచ్చుగా పార్టీలో మాదిగ నేతతోనే మాట్లాడిస్తున్నారు. మీరు సీఎం హెూదాలో ఈ అంశాన్ని ఒక చిచ్చు గా అభివర్ణిస్తూ అసెంబ్లీలో ప్రకటన చేశారు. మా కన్నును మా చేతే పొడిపించి మీ పార్టీలో ఉన్న మాదిగ జాతి నేతలపై మాదిగలే ఈసడించుకునే పరిస్థితిని మీరే కల్పిస్తున్నారు. మాలల ఆధిపత్యానికి ప్రాధాన్యం ఇచ్చే విధంగా, మాదిగలను మాదిగలే గౌరవించకుండా మీ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఎస్సీ వర్గీకరణపై స్పష్టత విషయంలో మీకు, సీఎం చంద్రబాబుకు ఆకాశానికి, భూమికి మధ్య ఉన్నంత తేడా ఉంది. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విషయంలో స్పష్టత, నిజాయితీ, నిబద్ధత బాబుకే ఉన్నాయి. గుంటూరులో మాలల మహాగర్జన తరువాత మాలలతో సమావేశం ఏర్పాటు చేశారు. అప్పట్లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న మేరుగు నాగార్జున మాలలకు పెద్దపీట వేస్తానని ప్రకటన చేస్తే ఎందుకు చర్యలు తీసుకోలే దు?. జూపూడి ప్రభాకరరావు ఎస్సీ వర్గీకరణ జరగనివ్వబోమని మాట్లాడుతున్నారు. దీనిని బట్టే మీరు మాదిగలకు వ్యతిరేకమన్న విషయం స్పష్టమవుతోంది. నాడు మాలలతో సమావేశం పెట్టించిన మీరు.. మాదిగ నాయకులతో ఎందుకు ఏర్పాటు చేయలేదు?. వైసీపీ తొలి ప్లీనరీలో వర్గీకరణకు మద్దతుగా తీర్మానం చేశారు. ఇప్పుడు ఈ విషయంలో మాట తప్పి, మడమ తిప్పారని మండిపడ్డారు.

చంద్రబాబు రేపో, మాపో ఆర్డినెన్స్ తీసుకు రాబోతున్నారు. 1996లో ఇచ్చిన మాటను నిలబెట్టుకోబోతున్నారు. ఈ తరుణంలో మీరు సానుకూలంగా లే కుండా, నేరుగా మాట్లాడకుండా మాదిగ నాయకులతోనే మాట్లాడిస్తుంటే మా విషయంలో మీరు ప్ర మాదకరంగా ఉన్నట్లు అనుమానాలు వస్తున్నాయి

# ధాన్యం కొనుగోళ్లలో కూటమి సర్కారు రికార్డు

## రైతుల ఖాతాల్లో రూ.8,003 కోట్లు జమ : మంత్రి మనోహర్



తెనాలి,ఆంధ్ర ప్రగతి మార్చి 22 : ధాన్యం కొనుగోళ్ల విషయంలో కూటమి ప్రభుత్వం చారిత్రక రికార్డు సృష్టించిందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఈ ఖరీఫ్‌లో 34.78 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, రైతుల ఖాతాల్లో ఏకంగా రూ.8,003 కోట్లు జమ చేసిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే 18 శాతం అదనంగా ధాన్యాన్ని కొనగలిగామని చెప్పారు. తెనాలిలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. వైసీపీ పాలనలో 5,690 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తే, డబ్బు మాత్రం ఎనిమిది నెలల వరకు రైతులకు ఖాతాల్లో వేసిన దాఖలాలు లేవని తెలిపారు. ఇంకా రూ.1674 కోట్లు చెల్లించకుండానే బకాయి పెట్టి వెళ్లిపోయారని, వాటిని కూడా తాము చెల్లించామని చెప్పారు. కాగా, వచ్చే రబీ పంట కాలానికి కూడా ఇప్పుడు ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని.. జొన్న, మొక్కజొన్న, అపరాల వంటి రబీ ఉత్పత్తులను కూడా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు.గత వైసీపీ ప్రభుత్వంలో పౌరసరఫరాల శాఖలో ఒక్క నెల్లూరు జిల్లాలోనే భారీ కుంభకోణం జరిగిందని, ఈ కుంభకోణంలో మేలు చేసి పెట్టినందుకు గత ప్రభుత్వంలోని పెద్దల నుంచి అత్యంత ఖరీదైన రోలెక్స్ వాచ్‌లు, స్కోడా కార్లను ఉద్యోగులు బహుమతిగా పొందారని, నేతలు కూడా రూ.కోట్లకు పడగలు ఎత్తారని ఆరోపించారు. ఆ గుట్టు కూడా బయటకు తీస్తున్నామని మంత్రి తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కోసం నాణ్యమైన సన్న బియ్యాన్ని అందించనున్నామని మంత్రి మనోహర్ తెలిపారు.


# పెరుగుతున్న విద్యుత్ వాడకం



## వేసవి డిమాండ్‌తో అధికారుల అప్రమత్తం

**హైదరాబాద్,మార్చి22:** వేసవి ప్రారంభంతో తెలంగాణలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. ఇది ఏటా జరిగగే ప్రక్రియే. నిరతంర విద్యుత్ సరఫరా కారణంగా ప్రజలు కూడా బిల్లులకు వెరవకుండా వాడేస్తున్నారు. గత నాలుగైదు రోజులు వాతావరణంలో కొంత మార్పుతో చల్లగా ఉన్నా మళ్లీ ఎండవేడిమి అందుకుంది. దీంతో వినియోగంలో ఆల్‌టైమ్ రికార్డు త్వరలో నమోదుకానుందని విద్యుత్ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ వచ్చిన నాటి పరిస్థితితో పోల్చుకుంటే ప్రస్తుతం డిమాండ్ అధికమని అంటున్నారు. మున్ముందు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతున్నారు. విద్యుత్ ప్రసారంలో సమస్యలు రాకుండా చూడాలని సిఎం రేవంత్ రెడ్డి కూడా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కొందరు విద్యుత్ సమస్యలు సృష్టించాలని చూసినా..వెంటనే గుర్తించి అలాంటి వారికి కత్తెర వేశారు. విద్యుత్ వినియోగం పెరగగనుండడంతో కరెంట్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణలో కరెంటు డిమాండ్ ఆల్ టైమ్ రికార్డుకు దగ్గర్లో ఉంటోంది. అయితే గతేడాది అత్యధికంగా నమోదైన విద్యుత్ డిమాండ్.. ఈ ఏడు ఇప్పటికే అధికమించింది. ఈ నెలాఖరు లోగా 14 వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో అంతకుమించి విద్యుత్ డిమాండ్ పెరిగింది. అప్పటితో పోలిస్తే కరెంటు కనెక్షన్లు కూడా పెరిగాయి. దీంతో ఎండాకాలం ప్రారంభంలోనే రాష్ట్రంలో కరెంట్ డిమాండ్ పెరుగుతోందని అధికారులు అంటున్నారు. ఇటు ఉక్కపోత కూడా ప్రారంభం కానుండడంతో కొన్ని రోజుల్లోనే కరెంటు వినియోగం భారీగా అవకాశం ఉందని లెక్క కడుతున్నారు. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టపరిచేందుకు విద్యుత్ శాఖ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. అలాగే విద్యుత్ నష్టాలను తగ్గించడం కోసం నాణ్యత కలిగిన మీటర్ల ఏర్పాటు, అధిక సామర్థ్యం ఉన్న కండక్టర్లు మార్చడం వంటివి చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. ఏడాదికి వెయ్యి యూనిట్లకు పైగా తలసరి విద్యుత్ వినియోగం జరిగే రాష్ట్రాల్లో తెలంగాణ అత్యధికంగా 10 శాతం వృద్ధిరేటు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.

# మంచినే ఆలోచించాలి ..ఆచరించాలి!



**తిరుమల,మార్చి22:** మిడత ఓ అల్పప్రాణి. శక్తికి తగిన పని మాత్రమే చేయాలన్నదానికి అది సంకేతం. ఆశకు ప్రలోభాలకు లొంగి, భ్రమపడి మనిషి తలకు మించిన భారాన్ని మోయకూడదు. తుమ్మెద- సారాన్ని గ్రహిస్తుంది. అదే కోవలో, మనిషి తన శ్రవణేంద్రియాలతో మంచినే వినాలి. కర్మేంద్రియాలతో సత్కర్మాచరణ చేయాలి. ఏనుగును పట్టేందుకు గొయ్యి తీసి, పైన పచ్చని ఆకులు, కొమ్మలు పరుస్తారు. ఆశతో కూడిన కోర్కెలతో ఏనుగు అటుగా వెళ్ళి గోతిలో పడిపోతుంది. కోరికలు అదుపులో లేకుంటే మనిషి పరిస్థితీ అంతే! తేనెటీగ నిరంతర శ్రమకు నిదర్శనం. కష్టపడి తేనెను సేకరించి, దాచిపెడుతుంది. తిరిగి శ్రమిస్తూనే ఉంటుంది. ప్రతిబంధకాల దురైనా, సాధకుడు తన ప్రయత్నాన్ని పట్టుదలగా కొనసాగిం చాలన్న సత్యాన్ని అది చెబుతుంది. లేడిది విశ్లేషణా శక్తి. తాబేలు ఇంద్రియ నిగ్రహాన్ని సూచిస్తుంది. ముంగిస- దొరికినదే పెన్నిధిగా భావిస్తుంది. ఇవన్నీ మనిషి గ్రహించాల్సిన సూత్రాలు. సాలీడు లాలాజలంతో గూడు అల్లుకొంటుంది. దానిలో చిక్కువడదు. అలాగే మనిషి బంధాలు, మమకారాలు, నేను-నాది అనే ఊబిలో చిక్కుకోరాదు. ఆత్మరక్షణా కవచాన్ని సృష్టించుకోవాలి. పరమాత్మ తత్వాన్ని అర్థం చేసుకోవాలి.నూరేళ్ళ జీవితం- భగవానుడిచ్చిన వరం. మనిషి చుట్టూ ఉన్న ప్రపంచం ఆనందంగా ఉండాలి. అందుకు అతడు సత్యశోధకుడు కావాలి. జీవరాశుల్ని గురువులుగా భావించే తీరుతో, మరింత జ్ఞాన సంపన్నుడు కావాలి



# నూనె గింజల ఉత్పత్తిని పెంచాలి

● దేశీయంగా రైతులను ప్రోత్సహించాలి

**న్యూఢిల్లీ,మార్చి22:** మన అసవరాలు తీరేలా, మనకు ఆహారాన్ని సమకూర్చేలా దేశీయ వ్యవసాయ విధానంలో మార్పులు రావాలి. వాణిజ్య పంటలను సాగు చేసే రైతులను భారీగా ప్రోత్సహించాలి. వాణిజ్య పంటల సాగుద్వారా లభించిన ఆదాయాన్ని ఆ కుటుంబాలకు చెందేలా చేస్తే వారికి పంటల సాగుపై ఆసక్తితో పాటు ఆదాయం కూడా వస్తుంది. ప్రధానంగా వంటనూనె గింజల ఉత్పత్తికి ప్రోత్సాహకాలు పెంచాలి. ఇందులో నువ్వులు, వేరుశనగ, కొబ్బరి, కుసుమలు, పొద్దుతిరుగుడు ఉత్పత్తులకు ప్రోత్సాహకాలు ఇస్తే..రైతులు కూడా లాభపడతారు. దేశీయంగా వంటనూనెల ఉత్పత్తి పెరుగుతుంది. అలాగే విదేశాల నుంచి నూనెల దిగుమతి చేసుకోవాల్సన ఖర్మ ఉండదదు. ఇంధనం, వంటనూనెలపై మనం విదేశాలపై ఆధారపడకుండా సొంతంగా ఉత్పత్తి చేసుకునే అవకాశాలను పాలకులు పరిశీలించడం లేదు. కనీసం వంటనూనెలకు అసవరమైన వేరుశనగ, నువ్వులు, పొద్దు తిరుగుడు, కుసుమలను పండించి దేశానికి అసవరమైన ఉత్పత్తులు స్వయం సమృద్ధి సాధించాలన్న సంకల్పం పాలకుల్లో కనిపించడం లేదు. అసలు ఇలాంటి ఆలోచన పాలకుల్లో ఉన్నట్లుగా కూడా గోచరించడం లేదు. ఈ క్రమంలో మనం విదేశాలపై ఆధారపడడం, విపరీతంగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేయడం జరుగుతోంది. దీంతో మన సంపాదన అంతా విదేశాలకు తగులబెట్టాల్సి వస్తోంది. వాణిజ్య పంటల సాగు ఇప్పటి వరకు రైతులకు ఆర్థికంగా పెద్దగా దోహదం చేయడం లేదు. ప్రధానంగా వంటనూనెలను దేశీయంగా తయారు చేసుకోవాలి. అలాగే వంటనూనెల ఉత్పత్తికి అసవరమైన నూనెగింజల ఉత్పత్తికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ విధానంపై ఓ గట్టి నిర్ణయం తీసుకుని మనం వంటనూనెల కోసం విదేశాలపై ఆధారపడకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. దీంతో అటు రైతులకు కూడా మేలు జరుగుతుంది. చౌడు నేలలను ప్రత్యామ్నాయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవచ్చు. ప్రత్యామ్నాయ పంటలు మనకు మరింత ప్రయోజనకరంగా ఉండేలా పాలకులు ఆలోచనలుచేయాలి. ఆహార పదార్థాలను నిల్వ చేసుకోవడంలో భాగంగా మనకున్న సారవంతమైన నేలలను, నదీజలాలను ఉపయోగించి మన పంటల విధానంలో మార్పులు తీసుకుని రావాలి.వరి, గోధుమ పంటల సాగు ఎండుగడ్డిని సమకూరుస్తుంది. ఇదే పశువులకు ముఖ్య ఆహారం. దీనివల్ల పాల ఉత్పత్తి పెరిగి బాలలకు పోషకాహారం సమృద్ధిగా లభించేందుకు దోహదం జరుగుతోంది. పాడిని, మాంసం కోసం కోళ్లు, మేకలు, గొర్రెల పెంపకాన్ని కూడా పెంచుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి ఉంది.

# జవాబుదారీతనం లేని ఎయిర్ ఇండియా

విమానాల ఆలస్యంపై సుప్రియా సూలే అసహనం




**ముంబై,మార్చి22:** ఎయిర్ ఇండియా విమానంపై ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే అసహనం వ్యక్తంచేశారు. తాను ప్రయాణించాల్సిన విమానం కోసం గంటకు పైగా వేచి చూడాల్సి వచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా విమానయాన సంస్థలు జవాబుదారీతనంతో వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర పౌర విమానయాన శాఖను కోరారు. ఈమేరకు ఆమె ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఎయిర్ ఇండియా విమానాలు నిరంతరం ఆలస్యం అవుతున్నాయి. మేము ప్రీమియం ఛార్జీలు చెల్లిస్తాం. అయినప్పటికీ విమానాలు సమయానికి చేరుకోవు. దీని కారణంగా పిల్లలు, వృద్ధులతో సహా అనేకమంది ఇబ్బందులు పడుతున్నారు. నేను ఎయిర్ఇండియా సంస్థకు చెందిన విమానంలో ప్రయాణించా. దీనికోసం గంట 19 నిమిషాలు వేచి చూడాల్సి వచ్చింది. ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేసే ఇలాంటి ఆలస్యాలు ఆమోదయోగ్యం కావు. విమానయాన సంస్థలకు కఠినమైన నిబంధనలు విధించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని ఈసందర్భంగా కోరుతున్నా. ఇలాంటి జాప్యాలు పునరావృతం కాకుండా ఆయా సంస్థలు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి' అని ఆమె రాసుకొచ్చారు. ఇక, ఈ పోస్టుపై ఎయిర్ ఇండియా సంస్థ స్పందించింది. తమ చేతుల్లో లేని పలు సమస్యల వల్ల విమానాలు ఆలస్యం అవుతున్నాయని తెలిపింది. మీరు ప్రయాణించే విమానానికి అలాంటి సమస్యే ఎదురైనట్లు వెల్లడించింది. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని ఎక్స్ వేదికగా పేర్కొంది.

# జిసి పాలెం గ్రామంలో సుధాకర్ రెడ్డి దారుణ హత్య..!

**-ఇంటి స్థలము విషయములో హత్య జరిగిందంటున్న స్థానికులు.**

**-నిందితుల కోసంజిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు ముందల గాలింపు.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ మార్చి 22:** బండి ఆత్మకూరు పోలీసు స్టేషన్ పరిధి లో గల జి.లింగా పురం గ్రామములో గత కొన్ని సంవత్సరముల నుండి నంద్యాల సుధాకర్ రెడ్డి మరియు గుర్రాల రామ స్వామి లకు ఇంటి స్థలము విషయములో మనస్పర్థలు వున్నాయి. నంద్యాల సుధాకర్ రెడ్డి ఇంటి వెనుకల సుమారు 6- సెంట్లు స్థలము కలదు. సదరు స్థలమునకు అనుకోని మాల గుర్రాల రామ స్వామి యొక్క రేకుల షెడ్డు కలదు. 2015 సం//లో గుర్రాల రామ స్వామి, సదరు నంద్యాల సుధాకర్ రెడ్డి యొక్క 6- సెంట్ల స్థలములో తనకు కూడా స్థలము వున్నదని నంద్యాల సుధాకర్ రెడ్డి తో గొడవ పడేవాడు. ఈ విషయములో నంద్యాల సుధాకర్ రెడ్డి వాళ్ళ పైన ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు అయినవి, సదరు కేసులు కొట్టివేసినారు. ఈ విషయములో నంద్యాల సుధాకర్ రెడ్డి సివిల్ కోర్టుకు వెళ్ళినాడు. కోర్టు వారు నంద్యాల సుధాకర్ రెడ్డికి అనుకూలంగా తీర్పు ఇచ్చినారు. తరువాత కోర్టు వారు మరియు రెవెన్యూ వారు వచ్చి స్థలమును కొలత వేసి నంద్యాల సుధాకర్ రెడ్డి నకు హద్దులు చూపించి బండలు పాతించి నంద్యాల సుధాకర్ రెడ్డి నకు స్థలమును అప్పగించినారు. తరువాత 2024 సంవత్సరంలో గుర్రాల రామ స్వామి తన భార్య తో నంద్యాల సుధాకర్ రెడ్డి మరియు వారి బందువుల పైన ఎస్సీ ఎస్టీ కేసు పెట్టించినాడు. అదికారులు విచారించి సదరు కేసును తప్పుడు కేసు అని నిర్ధారించినారు. ఈ మధ్య కాలము లో గుర్రాల రామ స్వామి వాళ్ళు ఇదే స్థలము విషయములో కలెక్టరును ఆశ్రయించి, పిజిఆర్ఎస్ లో పిటిషన్ పెట్టగా, రెవెన్యూ వాళ్ళు విచారించి కొలతలు వేసి, సదరు గుర్రాల రామ స్వామి కి స్థలము లేదని నిర్ధారించినారు. ఈ విషయము లో గుర్రాల రామస్వామి వాళ్ళకు స్థలము రానివ్వకుండా నంద్యాల సుధాకర్ రెడ్డి అడ్డుపడుచున్నాడని మనసులో పెట్టుకొని నంద్యాల సుధాకర్ రెడ్డి పై కక్ష్య పెంచుకొని, నంద్యాల సుధాకర్ రెడ్డి చంపితే గుర్రాల రామ స్వామి వాళ్ళకు స్థలము వస్తుందని బావించి శనివారం నాడు ఉదయము నంద్యాల సుధాకర్ రెడ్డి తన బార్య తో కలిసి మోటార్ సైకిల్ పైన జీసీ పాలెం నుండి నారాయణపురం నకు పోవు రోడ్ లో గల వారి పొలము నకు వెళ్ళి పని ముగించుకొని ఇంటికి వస్తుండగా, బొగ్గుల కాలవ మరియు అలుగు వంక మెట్టకు వద్దకు వచ్చే సరికి అక్కడ ముందు గానే మాటు వేసి వున్న గుర్రాల రామస్వామి మరియు అతని ఇద్దరు కొడుకులు అయిన గుర్రాల శివ, గుర్రాల తిరుపాలు, సుధాకర్ రెడ్డి దగ్గరకు వచ్చి తన బార్య ను ప్రక్కకు దొబ్బి, "కొడకా మాకు స్థలము రానివ్వకుండా అడ్డుపడుచున్నావు, నిన్ను చంపితే స్థలము మాది అవుతుంది అని మోటార్ సైకల్ పై వున్న సుధాకర్ రెడ్డి ని క్రిందకు లాగి క్రింద పడవేసినారు. వెంటనే తన బార్య కేకలు వేయగా, రామ స్వామి మరియు అతని కొడుకులు తమ వద్ద వున్న కత్తులతో సుధాకర్ రెడ్డి ని తల నుదిటి పైన కొట్టగా , సుధాకర్ రెడ్డి క్రింద పడి పోయినాడు. ఆ కేకలు విని ప్రక్క పొలాల్లో వున్న నంద్యాల శ్రీనివాస రెడ్డి, నంద్యాల మహేశ్వర రెడ్డి లు వారి వద్ద కు వచ్చి వారితో ఎందుకు అలా నరుకు చున్నారు అని అడుగగా, మీరు వస్తే మిమ్ములను కూడా నరుకుతామని బెదిరించగా, వారు బయపడి సుధాకర్ రెడ్డి ని కాపాడ లేక పోయినారు. వెంటనే ముగ్గురు కలిసి తమ వద్ద వున్న కత్తులతో సుధాకర్ రెడ్డి ని కుడి వైపు గొంతు క్రింద బాగాన, చెవి పై బాగన మరియు కుడి వైపు బుజము క్రింద బాగన నరుకగా సుధాకర్ రెడ్డి రక్త గాయములతో అక్కడిక్కడే ఛనిపోయినాడు. వారు అక్కడి నుండి తమ మోటార్ సైకిల్ పై నారాయణ పురం వైపు పారిపోయినారు. నేరము జరిగినప్పుడు సమయము ఉదయము సుమారు 8-00 గంటలు అయి వుంటుంది అని చూసిన ప్రజలు చెబుతున్నారు. నిందితులను పట్టుకోవడానికి నంద్యాల జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చేపడుతున్నాయి.

# పుడమిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనదే

## ఎర్త్ అవర్ సందర్భంగా సిఎం చంద్రబాబు పిలుపు



**అమరావతి,ఆంధ్ర ప్రగతి మార్చి 22:** అన్ని జీవరాశులకు భూమే ఏకైక ఇల్లని, దాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. భూమిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ చేయగలిగినంత సహాయం చేయాలని ఏపీ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ఎర్త్ అవర్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లమంది ప్రజలను ఏకం చేస్తోందని, అందరూ కలిసి ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సంవత్సరం మార్చి 22న ప్రపంచ నీటి దినోత్సవం, అలాగే ఎర్త్ అవర్ రెండూ ఒకే రోజు రావడం సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. మానవ జీవితంలో నీరు, విద్యుత్ శక్తి ఎంతో ముఖ్యమైన మూల స్తంభాలని పేర్కొన్నారు. నీరు, విద్యుత్ శక్తి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ముఖ్యమంత్రి చెప్పారు. వీటి ప్రాముఖ్యతను గుర్తించడం వల్లే నీటి భద్రత, ఇంధన వ్యయ ఆప్టిమైజేషన్ అంశాలను స్వర్ణ ఆంధ్ర-2047 మార్గదర్శక సూత్రాల్లో పొందుపరిచినట్లు- చెప్పుకొచ్చారు. వీటిని పొదుపుగా వాడుకోవడం స్థిరమైన భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తుందని ఆకాంక్షించారు. ఈ అంశంలో ఆంధప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తన వంతు కృషి చేస్తోందని, కానీ సమష్టి కృషి ఎంతో అవసరమని సీఎం చంద్రబాబు చెప్పారు. ఏపీ ప్రభుత్వంతో కలిసి ప్రతి ఒక్కరూ తమ వంతుగా పని చేసినప్పుడు మాత్రమే లక్ష్యాన్ని చేరుకోగలుగుతామని చెప్పుకొచ్చారు. చిన్న చర్యలే రేపటి పెద్దపెద్ద మార్పులకు దారితీస్తాయని, అంతా కలిసి పని చేస్తే ప్రభావవంతమైన మార్పు తీసుకురాగలుగుతామని అన్నారు. ప్రతి ఒక్కరూ నీరు, విద్యుత్ పొదుపు విషయంలో వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకుని పొదుపుగా వాడాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# అమెరికా చట్టాలకు కట్టుబడి ఉండండి

## విద్యార్థులకు భారత ప్రభుత్వం సూచన

**న్యూఢిల్లీ,ఆంధ్ర ప్రగతి మార్చి 22:** రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న విషయం తెలిసిందే. ఎలాంటి అనుమానాలు వచ్చినా దేశం నుంచి బహిష్కరిస్తున్నారు. హమాస్‌తో సంబంధాలు ఉన్నాయన్న అనుమానంతో ఇటీ-వలే భారతీయ పరిశోధకుడు బాదర్ ఖాన్ సూరిపై అమెరికా బహిష్కరణ వేటు- వేసిన విషయం తెలిసిందే. అంతకుముందు మరో విద్యార్థిని రంజిని శ్రీనివాసన్‌ను కూడా బహిష్కరించింది. ఈ నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఈ మేరకు అమెరికాలోని భారతీయ విద్యార్థులకు కేంద్రం కీలక సూచనలు చేసింది. యూఎస్‌లోని భారతీయ విద్యార్థులు అక్కడ ప్రభుత్వ చట్టాలకు కట్టుబడి ఉండాలని సూచించింది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అమెరికాలోని భారత ఎంబసీ, కాన్సులేట్ కార్యాలయాలను సంప్రదించాలని సూచించింది. ఎంబసీ, కాన్సులేట్ కార్యాలయాలు విద్యార్థులు సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. వీసాలు, వలస విధానాలపై నిర్ణయాలు పూర్తిగా ఆయా దేశాల విచక్షణాధికారానికి సంబంధించినవిగా పేర్కొంది. వాటిని పాటించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని స్పష్టం చేసింది.

# ఇంధన విధానంపై సమీక్షించాలి !

**ఆంధ్ర ప్రగతి మార్చి 22:**
కరోనా తరవాత సొంత వాహనాల వాడుకం పెరిగింది. బ్యాంకులు సులువుగా రుణాలు ఇవ్వడంతో పాటు, వాహనం అన్నది వ్యక్తిగత అవసరంగా మారడంతో ఇప్పుడు ప్రతి ఒక్కరూ టూవీలర్, ఫోర్ వీలర్లను కొనుగోలు చేస్తున్నారు. ఉన్నంతలో తమ ఖర్చులను తగ్గించి ఇందుకు సాహిస్తున్నారు. ఈ క్రమంలో మధ్యతరగతి వారిపై వాహన, పెట్రో,డీజిల్ ఖర్చులు అదనం అవుతున్నాయి. అదే క్రమంలో రిజిస్ట్రేషన్ ధరలు ఇతరత్రా ఖర్చులు పెరుగుతున్నాయి. నిజానికి ప్రభుత్వం సొంతంగా ఇళ్లు కొనుక్కోవాలనుకునే వారికి, కట్టుకునే వారికి అనుగుణంగా రుణాలు ఇచ్చేలా నిబంధనలు సడలించాలి. వాహనాలు, ఇంటి రుణాలపై వడ్డీలు, రిజిస్ట్రేషన్లు తగ్గించాలి. ఇది ఓరకంగా ప్రోత్సాహకరంగానూ ఉంటుంది. వ్యాపారం అభివృద్ది చెందుతుంది. అలాగే పెట్రో,డీజిల్ ధరలు కూఆ అందుబాటులోకి రావాలి. పెట్రో ధరలకే ఇవి వాహనాలు అందుబాటులోకి వస్‌ఆయిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ చేసిన వ్యాఖ్యలు కొంత ఉత్సాహాన్ని ఇచ్చేదే. అయితే దేశీయంగా ఇందన రంగాన్ని ప్రోత్సహించాల్సి ఉంది. సోలార్ పవర్ పెద్ద ఎత్తున అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలి. దీంతో విద్యుత్ ఖర్చులు, ఇంధన ఖర్చులు తగ్గుతాయి.


బయోడీజిల్ ఉత్పత్తికి అవసరమైన కానుగ చెట్ల పెంపకం అంటూ దివంతగ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎంగా ఉన్న సమయంలో హడావిడి జరిగింది. కానుగ చెట్ల పెంపకానికి ప్రోత్సాహకాలు ఇచ్చారు. అయితే ఆ తరవాత ఏమయ్యిందో ఏమో గానీ దీని ఊసేలేకుండా పోయింది. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల గురించి పరిశోధనలు ఏ మేరకు జరుగుతున్నాయో కానీ.. ఇంధన వనరుల కోసం మనం విదేశాలపై ఆధారపడుతున్నాం. లాటిన్ అమెరికా దేశం భారీ పరిమాణంలో చెరకు దిగుబడులను సాధిస్తోంది. ఆ




చెరకు నుంచి నేరుగా బయోడీజిల్‌ను ఉత్పత్తి చేస్తోంది. నేల, నీరు అపారంగా ఉన్న కారణంగా, ఆహార భద్రతపై ఎటువంటి ప్రభావం లేకుండా ఆ సహజ వనరులలో గణనీయమైన భాగాన్ని బయోడీజిల్ ఉత్పత్తికి వినియోగించుకునే వెసులుబాటును పరిశీలించాలి. ఆహారోత్పత్తికి భంగం వాటిల్ల కుండా.. బయోడీజిల్ ఉత్పత్తికి నిరుపయెగంగా ఉన్న భూముల ను వినియోగిస్తే ఫలితం ఉంటంది. బయోడీజిల్ ఉత్పత్తికి చెరకును మరింతగా ఉత్పత్తి చేయడం వల్ల అధికాదాయం లభిస్తుంది. ఇకపోతే చక్కెర ఉత్పత్తికి వినియోగించుకున్న అనంతరం మిగిలే చెరుకు పిప్పిని విద్యుదుత్పత్తికి వినియోగించు కోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వరి, గోధుమ పంటల సాగుతో కూడా మనకు ఎండుగడ్డి అపారంగా సమకూరుతుంది. దానిని పశుగ్రాసంగా మాత్రమే కాకుండా విద్యుదుత్పత్తికి కూడా బాగా వినియోగించు కోవచ్చు. అలాగే కాగితాల తయారీ మొదలైన ఇతర ప్రయోజ నాలు కూడా ఎండుగడ్డితో సమకూరుతాయి. కనుక వివిధ ఉపయోగాలు ఉన్న కారణంగా ఎండుగడ్డిని ఉత్పత్తి చేసుకోవడమే మనకు అనేక విధాలుగా లాభకరమైన వ్యవహారం. ప్రస్తుత ఇంధన సంక్షోభ సమయంలో మనం పలురకాల ప్రత్యమ్నాయాలను ఆలోచనచేయాలి. సమస్యను అధిగమించేందుకు ఇంధన వినియోగాన్ని మరింతగా తగ్గించే విషయమై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. సంపన్నులు, సామాన్యులను అందుకు అనుగుణంగా ప్రోత్సహించాలి. దీంతో పర్యావరణం కూడా పరిరక్షించుకోగలం. మన అవసరాల మేరకు...మనకున్న భూమిని,నీటిని ఉపయోగించు కుని ఉత్పత్తులు పెంచుకోకుంటే భవిష్యత్‌లో ఇంతకన్నా దుర్భర పరిస్థితులను ఎదుర్కోవాల్సి రావచ్చు. బయోడీజిల్ ఉత్పత్తికి భారీ పరిమాణంలో నీరు అవసర మవుతుందన్న వాదనా ఉంది. ఒక హెక్టారు భూమిలో చెరకుసాగుకు, గోధుమసాగు కంటే 20రెట్లు అధికంగా నీరు అవసరమవుతుంది. మరి మన జలవనరులు ఇప్పటికే బాగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా దేశవ్యాప్తంగా భూగర్భ జలాలు ఏయేటి కాయేడు తగ్గిపోతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో చెరుకు సాగుకు మరింతగా భూగర్భ జలాలలను వాడు కుంటే భూగర్భ జలమట్టం మరింతగా పడిపోతుందన్న వాదనా ఉంది. ఈ పరిస్థితి తప్పకుండా మన ఆహార భద్రతకు ముప్పుగా పరిణమిస్తుందని కొందరు హెచ్చరిస్తున్నారు. జీవ ఇంధనాలను ప్రోత్సహించడం అవసరమన్న ఆలోచనచేయడం లేదు. ఇక తాజా పరిస్థితులను పరిశీలిస్తే ఉక్రెయిన్‌లో యుద్ధం ఇంధన చమురు ధర పెరుగుదలకు దారితీసింది. యుద్ధం కొనసాగిన పక్షంలో చమురు ధరలు మరింతగా పెరిగే ప్రమాదం ఎంతైనా ఉంది. తాజాగా పెరిగిన ధరల తీరు చూస్తుంటే ఈ ధరల మోత ఇక ముందు కూడా ఆగదని స్పష్టం అవుతోంది. ప్రత్యామ్నాయ మార్గాలలో ఇంధన భద్రతను సమకూర్చుకోవల్సిన అగత్యాన్ని హెచ్చరిస్తోంది. ఈ పరిణామాల క్రమంలో దేశంలోని పాలకులు ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాలి. మూడు ప్రధాన ఇంధన వనరులు చమురు, బొగ్గు, యురేనియం దిగుమతులపై మన ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉంది. జీవ ఇంధనాలను ప్రోత్సహించడం ఒక ప్రత్యామ్నాయ మార్గమని పలువురు సూచిస్తున్నారు.

# దాడులకు పాల్పడిన వారి నుంచే నష్టపరిహారం వసూలు

## నాగపూర్ అల్లర్లపై సమీక్షలో సిఎం ఫడ్నవీస్ వెల్లడి



**ముంబై,ఆంధ్ర ప్రగతి మార్చి 22:** మహారాష్ట్రలోని నాగపూర్ లో మార్చి 17న చెలరేగిన అల్లర్లలో పెద్దఎత్తున ఆస్తినష్టం, రాళ్లదాడులు, వాహనాలకు నిప్పుపెట్టిన ఘటనలపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ఘాటుగా స్పందించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ సమక్షంలో పోలీసు ఉన్నతాధికారులతో జరిపిన సమావేశానంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, హింసకు కారణమైన వారి నుంచి ఆస్తి నష్టం మొత్తాన్ని వసూలు చేస్తామని చెప్పారు. వారు డబ్బులు చెల్లించని పక్షంలో వారి ఆస్తులను స్వాధీనం చేసుకుని విక్రయిస్తామన్నారు. హింసాకాండ ఘటనల్లో పోలీసులపై దాడికి దిగిన వారిని కఠినంగా శిక్షిస్తామని చెప్పారు. సీసీటీవీ ఫుటేజ్, వీడియో రికార్డులను విశ్లేషించి 104 మంది నిందితులను గుర్తించామని, 92 మందిపై ఇప్పటికే చర్యలు ప్రారంభించామని సీఎం తెలిపారు. వీరిలో 12 మంది మైనర్లు కూడా ఉన్నారని చెప్పారు. 1992 తర్వాత ఇలాంటి ఘటనలేవీ చోటు-చేసుకోలేదనీ, పోలీసులపై దాడికి దిగిన వారినెవ్వరినీ విడిచిపెట్టమని చెప్పారు. అల్లర్లు చెలరేగిన 4-4.5 గంటల్లోనే పోలీసులు పరిస్థితిని అదుపు చేశారని, అయితే డీసీపీ స్థాయి అధికారితో సహా పలువురు పోలీసులు గాయపడ్డారని తెలిపారు. అల్లర్లలో బంగ్లాదేశీయుల హస్తం ఉందా అనే విషయంపై అడిగినప్పుడు, ప్రస్తుతం దీనిపై ఏమీ చెప్పలేమని, దర్యాప్తు కొనసాగుతోందని ఫడ్నవిస్ తెలిపారు. దీని వెనుక ఎవరు ఉన్నా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

---------

# మంత్రి ఫరూక్‌కు సీఎం చంద్రబాబు పరామర్శ..!

**-హైదరాబాద్‌లోని ఫరూక్ ఇంటికెళ్లి పరామర్శించిన చంద్రబాబు.**





ఆంధ్ర ప్రగతి హైదరాబాద్ మార్చి 22:
ఆంధ్రప్రదేశ్ న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరామర్శించారు. శనివారం సాయంత్రం హైదరాబాద్లోని జూబ్లీహిల్స్ లో ఫరూక్ నివాసానికి చంద్రబాబు వెళ్లారు. మంత్రి ఫరూక్ సతీమణి షెహనాజ్ మృతి పట్ల సంతాపం తెలుపారు. మనో ధైర్యంతో ఉండాలని కుటుంబ సభ్యులతో చంద్రబాబు పేర్కొన్నారు. దాదాపు గంట సమయం పాటు మంత్రి కుటుంబ సభ్యులతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. మంత్రులు గుమ్మడి సంధ్యారాణి, బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య, సీపీఐ నేత రామకృష్ణ, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, భూమా అఖిలప్రియ, కేఈ శ్యాంబాబు, బొగ్గుల దస్తగిరి, గిత్త జయసూర్య, పరిటాల సునీత, టిడిపి నాయకులు భార్గవ్ రామ్, తుగ్గలి నాగేంద్ర, తిక్కారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మాంద్ర శివానందరెడ్డి,పరిటాల శ్రీరామ్, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, మార్కుఫెడ్ మాజీ చైర్మన్ పిపి నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ టిడి జనార్ధన్,వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పలువురు నాయకులు మంత్రి ఫరూక్ ను పరామర్శించారు.

# మంత్రి ఫరూక్ ను పరమార్శించిన ఎంపీ బైరెడ్డి శబరి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మార్చి 22:** రాష్ట్ర న్యాయ, మైనారటిల సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ ను శనివారం సాయంత్రం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హైదరాబాద్ లో పరామర్శించారు. ఇటీవల అనారోగ్యం మంత్రి ఫరూక్ సతీమణి షహనాజ్ మృతి చెందడం పట్ల ఎంపీ శబరి విచారం వ్యక్తం చేస్తూ ఇలాంటి సంఘటనల సమయంలో మనో ధైర్యంగా ఉండాలని, ఆమె ఆత్మకు శాంతి కలగాలని, షహనాజ్ మృతికి సంతాపం తెలిపి, మంత్రి ఫరూక్ కుటుంబ సభ్యులకు ఎంపీ శబరి సానుభూతి తెలిపారు.ద

# జగన్ మౌనం... మోదీకి మద్దతివ్వడమే

## డీలిమిటేషన్‌పై చంద్రబాబు,పవన్ మాట్లాడాలి: వైఎస్ షర్మిల



అమరావతి, మార్చి 22**ఆంధ్ర ప్రగతి** : నియోజకవర్గాల పునర్విభజనపై జగన్ మౌనం మోదీకి మద్దత్తు ఇవ్వడమేనని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. డీలిమిటేషన్‌పై శనివారం ఆమె ఎక్స్‌లో స్పందించారు. జనాభా ప్రాతిపదికన జరిగే డీలిమిటేషన్ ప్రక్రియతో దక్షిణాది రాష్ట్రాలకు జరిగే తీవ్ర అన్యాయంపై ఆమె లెక్కలతో సహా వివరించారు. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాల పోరాటానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని చెప్పారు. ఐక్యంగా పోరాటం చేస్తే తప్ప నియంత ప్రధాని నరేంద్ర మోదీకి బుద్ధి రాదని వ్యాఖ్యానించారు. ఏపీలో మోదీ పక్షం చంద్రబాబు, పవన్ కల్యాణ్ మౌనం వహించడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి కూడా నోరు మెదపక పోవడం అంటే... పరోక్షంగా డీలిమిటేషన్‌కు మద్దతును ప్రకటించినట్లేనని వ్యాఖ్యానించారు. రాజకీయాలు పక్కనపెట్టి టీడీపీ, జనసేన, వైసీపీ ముందుకు రావాలని షర్మిల డిమాండ్ చేశారు.

# ఆర్‌సీబీ బోణీ అదిరింది

## కోహ్లీ, సాల్ట్ హాఫ్ సెంచరీలు 7 వికెట్లతో కోల్‌కతా చిత్తు

కోల్‌కతా: ఐపీఎల్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) అదిరే బోణీ చేసింది. విరాట్ కోహ్లీ (36 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 59 నాటౌట్), ఫిల్ సాల్ట్ (31 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 56) ధనాధన్ అర్ధ శతకాలతోపాటు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' క్రునాల్ పాండ్యా (3/29) తిప్పేయడంతో.. శనివారం జరిగిన లీగ్ ఆరంభ మ్యాచ్‌లో బెంగళూరు 7 వికెట్లతో డిఫెండింగ్ చాంప్ కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్)ను చిత్తు చేసింది. తొలుత కోల్‌కతా 20 ఓవర్లలో 174/8 స్కోరు చేసింది. కెప్టెన్ అజింక్యా రహానె (56), సునీల్ నరైన్ (44) రాణించారు. హాజెల్‌వుడ్ 2 వికెట్లు తీశాడు. ఛేదనలో బెంగళూరు 16.2 ఓవర్లలో 177/3 స్కోరు చేసి గెలిచింది. సారథి రజత్ పటీదార్ (34) ధాటిగా ఆడాడు.

బాదేసిన సాల్ట్: ఛేదనలో బెంగళూరు ఓపెనర్లు సాల్ట్, కోహ్లీ చెలరేగడంతో వార్ వన్‌సైడ్‌గా మారింది. బౌండ్రీతో ఖాతా తెరిచిన సాల్ట్.. మూడో ఓవర్‌లో వైభవ్ బౌలింగ్‌లో 20 పరుగులు రాబట్టాడు. ఆ తర్వాతి ఓవర్‌లో వరుణ్ బౌలింగ్‌లో 4,6,4,4తో 21 పరుగులు పిండుకొన్న సాల్ట్ టీమ్ స్కోరును ఫిఫ్టీ దాటించాడు. కోహ్లీ కూడా వీలుచిక్కినప్పుడల్లా బ్యాట్‌కు పని చెప్పడంతో.. పవర్‌ప్లే ముగిసే సరికి బెంగళూరు 80/0తో గెలుపు దిశగా దూసుకెళ్లింది. అర్ధ శతకం పూర్తి చేసుకొన్న సాల్ట్‌ను వరుణ్ క్యాచవుట్ చేయడంతో.. తొలి వికెట్‌కు 95 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. వన్‌డౌన్‌లో వచ్చిన దేవ్‌దత్ పడిక్కల్ (10)ను నరైన్ అవుట్ చేశాడు. అనంతరం వచ్చిన పటీదార్‌తో కలసి కోహ్లీ మూడో వికెట్‌కు 44 రన్స్ జోడించడంతో గెలుపు సులువైంది. బౌండ్రీతో కోహ్లీ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. పటీదార్‌ను వైభవ్ పెవిలియన్ చేర్చాడు. అయితే, విజయానికి 27 బంతుల్లో 13 రన్స్ అవసరమవగా.. లివింగ్‌స్టోన్ (15 నాటౌట్) 4,6,4తో బెంగళూరు 22 బంతులు మిగిలుండగానే గెలిచింది.




రహానె మెరిసినా..: రహానె, నరైన్ రెండో వికెట్‌కు 103 పరుగుల భాగస్వామ్యంతో భారీ స్కోరుకు బాటలు వేసినా.. కీలక వికెట్లను పడగొట్టిన క్రునాల్ కోల్‌కతా జోరుకు బ్రేకులు వేశాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా.. తొలి ఓవర్‌లోనే ఓపెనర్ డికాక్ (4) వికెట్ కోల్పోయింది. కానీ, వన్‌డౌన్‌లో వచ్చిన రహానె.. మరో ఓపెనర్ నరైన్‌తో కలసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఆరో ఓవర్‌లో యశ్ బౌలింగ్‌లో రహానె 4,6,4తో 20 రన్స్ పిండుకోవడంతో పవర్‌ప్లేలో కోల్‌కతా 60/1 స్కోరు చేసింది. సుయాష్ వేసిన 9వ ఓవర్‌లో రహానె అర్ధ శతకం పూర్తి చేసుకోగా.. నరైన్ 6,4తో ఆ ఓవర్‌లో మొత్తం 22 రన్స్ లభించాయి. అయితే, వరుస ఓవర్లలో నరైన్, రహానె అవుటవడంతో కోల్‌కతా బ్యాటింగ్ కుదుపునకు లోనైంది. నరైన్‌ను సలామ్, రహానెను క్రునాల్ అవుట్ చేయడంతో కోల్‌కతా 11 ఓవర్లలో 110/3తో నిలిచింది. ఈ దశలో బెంగళూరు స్పిన్నర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి పరుగులను కట్టడి చేశారు. వెంకటేష్ అయ్యర్ (6), రింకూ సింగ్ (12)ను కూడా క్రునాల్ వెనక్కిపంపగా..రస్సెల్ (4)ను సుయాష్ బౌల్డ్ చేయడంతో డెత్ ఓవర్లలో కోల్‌కతా 29 పరుగులే చేయగలిగింది. రఘువంశీ (30)ను యశ్.. హర్షిత్(5)ను హాజెల్‌వుడ్ అవుట్ చేశాడు. దీంతో నైట్‌రైడర్స్ కష్టంగా 170 పరుగుల మార్క్ దాటింది.






### స్కోరుబోర్డు

**కోల్‌కతా:** డికాక్ (సి) జితేశ్ (బి) హాజెల్‌వుడ్ 4, నరైన్ (సి) జితేశ్ (బి) రసిఖ్ 44, రహానె (సి) రసిఖ్ (బి) క్రునాల్ 56, వెంకటేశ్ (బి) క్రునాల్ 6, రఘువంశీ (సి) జితేశ్ (బి) యశ్ దయాల్ 30, రింకూ (బి) క్రునాల్ 12, రస్సెల్ (బి) సుయాశ్ 4, రమణ్‌దీప్ (నాటౌట్) 6, హర్షిత్ (సి) జితేశ్ (బి) హాజెల్‌వుడ్ 5, స్పెన్సర్ (నాటౌట్) 1బీ ఎక్స్‌ట్రాలు: 6బీ మొత్తం: 20 ఓవర్లలో 174/8బీ వికెట్ల పతనం: 1-4, 2-107, 3-109, 4-125, 5-145, 6-150, 7-168, 8-173బీ బౌలింగ్: హాజెల్‌వుడ్ 4-0-22-2, యశ్ దయాల్ 3-0-25-1, రసిఖ్ సలామ్ 3-0-35-1, క్రునాల్ పాండ్యా 4-0-29-3, సుయాశ్ శర్మ 4-0-47-1, లివింగ్‌స్టోన్ 2-0-14-0.

**బెంగళూరు:** సాల్ట్ (సి) స్పెన్సర్ (బి) వరుణ్ 56, కోహ్లీ (నాటౌట్) 59, పడిక్కళ్ (సి) రమణ్‌దీప్ (బి) నరైన్ 10, పటీదార్ (సి) రింకూ (బి) అరోరా 34, లివింగ్‌స్టోన్ (నాటౌట్) 15, ఎక్స్‌ట్రాలు: 3బీ మొత్తం: 16.2 ఓవర్లలో 177/3బీ వికెట్ల పతనం: 1-95, 2-118, 3-162బీ బౌలింగ్: వైభవ్ అరోరా 3-0-42-1, స్పెన్సర్ జాన్సన్ 2.2-0-31-0, వరుణ్ చక్రవర్తి 4-0-43-1, హర్షిత్ రాణా 3-0-32-0, సునీల్ నరైన్ 4-0-27-1.

# బస్సు వెనుక పరిగెత్తిన రహానే



కోల్‌కతా నైట్ రైడర్స్, రజత్ పాటిదార్ కెప్టెన్సీలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్ తో నేటి నుంచి ఐపీఎల్ ప్రారంభం కానుంది. దీనికి ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ (కెకెఆర్) కెప్టెన్ అజింక్య రహానె వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అజింక్య రహానే విషయంలో ఏదో జరుగుతోంది.. తను చేతిలో బ్యాట్ పట్టుకుని బస్ వెనుక పరిగెడుతూ కనిపించాడు. అజింక్య రహానె వీడియో చూసిన తర్వాత తప్పకుండా నవ్వు ఆపుకోలేరు. కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్ చేతిలో బ్యాట్ పట్టుకుని జట్టు బస్సు వెనుక పరిగెత్తాల్సి వచ్చింది. ఈడెన్ గార్డెన్స్‌లో ప్రాక్టీస్ తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్ ఆటగాళ్లు హోటల్‌కు తిరిగి రావాల్సిన సమయం ఆసన్నమైంది. జట్టు బస్సు దాని కెప్టెన్ అజింక్య రహానె లేకుండా బయలుదేరడం ప్రారంభించింది. దీని తరువాత అజింక్య రహానే చేతిలో బ్యాట్‌తో పరిగెడుతూ కనిపిస్తాడు. అయితే, అజింక్య రహానె వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన తర్వాత, అభిమానులు తమ నవ్వును ఆపుకోలేకపోతున్నారు. ఈ వీడియో చూసిన తర్వాత నెటిజన్ల కామెంట్లతో కామెంట్ బాక్స్ నిండిపోయింది.

# అట్టహాసంగా ఐపీఎల్ వేడుకలు

- అదిరిపోయే ఆరంభం
- ఘనంగా ప్రారంభమైన ఐపీఎల్ 2025 సీజన్
- వేడుకలను ప్రారంభించిన షారుఖ్ ఖాన్
- పాటలతో అలరించిన శ్రేయా ఘోషల్




అదిరిపోయే ఆరంభ వేడుకల మధ్య ఐపీఎల్ 2025 సీజన్ ఘనంగా ప్రారంభమైంది. ఈ ఆరంభ వేడుకలను బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ ప్రారంభించగా.. ప్రఖ్యాత సింగర్ శ్రేయా ఘోషల్ తన మధురమైన పాటలతో అలరించారు. ఆమి ఝే తోమర్ పాటతో మొదలు పెట్టిన శ్రేయా.. మా తుఝే సలాం సాంగ్‌తో తన ప్రదర్శనను ముగించారు. తన ప్రత్యేకమైన పాటను 10 ఫ్రాంచైజీలకు అంకితమిచ్చారు. అయితే ఆడియో క్వాలిటీ సరిగ్గా లేదని స్టేడియంలోని చాలా మంది అభిమానులు ఫిర్యాదు చేశారు. అనంతరం దిశా పటానీ తన డ్యాన్స్‌తో ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. పలు హిందీ సాంగ్స్‌కు దిశా పటానీ చిందేసింది. ఆ తర్వాత ప్రముఖ ర్యాపర్ కరణ్ ఆజ్లా తన గాత్రంతో అభిమానులను అలరించాడు. అనంతరం షారూఖ్ ఖాన్ ఈ వేడుకలకు హోస్ట్‌గా వ్యవహరించాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీని స్టేజీపైకి ఆహ్వానించాడు. 18 సీజన్లుగా ఆడుతూ అద్భుత ప్రదర్శన కనబర్చిన ఆటగాడిగా అతనిపై ప్రశంసల జల్లు కురిపించాడు. కోహ్లీతో సరదాగా మాట్లాడిన షారూఖ్ ఖాన్.. అనంతరం కేకేఆర్ సెన్సేషన్ రింకూ సింగ్‌ను కూడా స్టేజీపైకి ఆహ్వానించాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి గోల్డెన్ జనరేషన్ ఆటగాళ్లకు కుర్రాళ్లు పోటీ ఇస్తారా? అని రింకూ సింగ్‌ను ప్రశ్నించగా.. తాను కూడా ఆ జనరేషన్ ఆటగాడినేని, వాళ్లు ఓల్డ్ జనరేషన్ కాదని బదులిచ్చాడు. అనంతరం రింకూ సింగ్‌తో కలిసి షారూఖ్ ఖాన్ డ్యాన్స్ చేయగా.. విరాట్ కోహ్లీ పడి పడి నవ్వుకున్నాడు. ఆ తర్వాత కోహ్లీ కూడా షారూఖ్‌తో కలిసి డ్యాన్స్ చేశాడు.అనంతరం బీసీసీఐ పెద్దలతో పాటు ఆరంభ వేడుకల్లో పాల్గొన్న సెలెబ్రిటీలను స్టేజీపైకి షారుఖ్ ఖాన్ ఆహ్వానించగా.. కేకేఆర్, ఆర్‌సీబీ కెప్టెన్లు అజింక్యా రహానే, రజత్ పటీదార్‌లు ట్రోఫీని స్టేజిపైకి తీసుకొచ్చారు. బీసీసీఐ పెద్దలంతా కలిసి భారీ కేకును కట్ చేసి ఐపీఎల్ 2025 సీజన్‌ను ప్రారంభించారు. జాతీయ గీతంతో ఆరంభ వేడుకలను ముగించారు.

# మహీరా ప్రేమలో మహ్మద్ సిరాజ్..

**- ఎటువంటి రిలేషన్ లేదన్న సిరాజ్**

క్రికెట్ అభిమానులకు మహ్మద్ సిరాజ్ గురించి చెప్పాల్సిన అవసరం లేదు. ఈ యంగ్ క్రికెటర్ తెలుగు ప్రజల్లోనూ పాపులర్. హైదరాబాదీ యువకుడు కావడంతో ఈ టీం ఇండియా క్రికెటర్ మీద మనోళ్లు ఇంకాస్త ఎక్కువ అభిమానం చూపిస్తారు. ఇతను ఓ హిందీ అమ్మాయితో డేటింగ్ చేస్తున్నాడని పుకార్లు వచ్చాయి. సదరు రూమర్లను సిరాజ్ ఖండించారు. అసలు ఎవరు ఆ మహీరా శర్మ? ఆమె బ్యాగ్రౌండ్ ఏంటి? మహీరా శర్మ తో తనకు ఎటువంటి రిలేషన్ లేదని మహ్మద్ సిరాజ్ స్పష్టం చేశారు. అసలు వీళ్లిద్దరి మధ్య ప్రేమ ఉందనే పుకారు ఎప్పుడు మొదలైందో తెలుసా? రెండు సంవత్సరాల క్రితం! ఇన్‌స్టాగ్రామ్‌లో మహీరా శర్మ పోస్ట్ చేసిన ఒక ఫోటోను 2023లో మహ్మద్ సిరాజ్ లైక్ చేశారు. అప్పట్నుంచి ఇద్దరి మధ్య ప్రేమ ఉందని, డేటింగ్‌లో ఉన్నారనే ప్రచారం మొదలైంది. ఒకానొక సమయంలో మహీరా తల్లి ఆ వార్తలను ఖండించారు కూడా! అయినా ఆ ప్రచారం ఆగలేదు. అయితే ఇప్పుడు మహ్మద్ సిరాజ్ ఆ వార్తలను ఖండించారు. ముంబైలో మార్చి 20న ఒక అవార్డు వేడుకకు మహీరా శర్మ హాజరు కాగా... ఐపీఎల్ గురించి ఫోటోగ్రాఫర్లు టీజ్ చేశారు. మీకు ఇష్టమైన టీమ్ ఏది? అంటూ కాసేపు ఆట పట్టించారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహ్మద్ సిరాజ్ దృష్టి వరకు వచ్చింది. దాంతో పాపారాజీ ఫోటోగ్రాఫర్లకు తనకు సంబందించిన క్వశ్చన్స్ అడగవద్దని రిక్వెస్ట్ చేశారు. తమ మధ్య రిలేషన్షిప్ ఉందనేది పూర్తిగా నిరాధారమైన వార్త అని, అందులో వాస్తవం లేదని స్పష్టం చేశారు. మహ్మద్ సిరాజ్ గాళ్ ఫ్రెండ్ అంటూ ప్రచారంలో ఉన్న మహీరా శర్మ ఎవరో తెలుసా? ఆమెది జమ్మూ అండ్ కశ్మీర్. నవంబర్ 25, 1997లో జన్మించింది. ఉన్నత చదువుల కోసం ముంబై షిఫ్ట్



అయ్యింది. బిగ్ బాస్ సీజన్ 13లో పార్టిసిపేట్ చేయడం ద్వారా మహీరా శర్మ పాపులర్ అయ్యింది. ఆ షో తర్వాత ఆమె సపరేట్ ఫ్యాన్ బేస్ ఏర్పడింది. అంతకు ముందు ఆవిడ కొన్ని టీవీ సీరియల్స్ చేసింది. హిందీ, పంజాబీ మ్యూజిక్ ఆల్బమ్స్ / సాంగ్స్ కూడా చేసింది. 'బిగ్ బాస్ 13' కంటే ముందు 'యారోం కా తషాన్', 'ఎం టీవీ డేట్ టు రిమెంబర్', 'తారక్ మెహతా కా ఓల్టా ఛష్మా'లో నటించింది. ఓ హిందీ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎవరెవరితోనో ప్రేమలో ఉన్నట్టు ఫ్యాన్స్ లింక్ చేస్తారని మహీరా శర్మ కామెంట్ చేసింది.

# టాలీవుడ్ దేశంలోనే ది బెస్ట్ ఇండస్ట్రీ : మోహన్ లాల్



మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్ హీరోగా పృథ్వీరాజ్ సుకుమారన్ తెరకెక్కించిన తాజా చిత్రం 'ఎల్2: ఎంపురాన్'. గతంలో విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్ అయిన 'లూసిఫర్' చిత్రానికి ఇది సీక్వెల్‌గా వస్తోంది. ఈ నెల 27న సినిమా విడుదల కానున్న నేపథ్యంలో హైదరాబాద్‌లో తాజాగా ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోహన్ లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్, నిర్మాత దిల్‌రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్ లాల్ మాట్లాడుతూ.. తెలుగు సినీ పరిశ్రమను దేశంలోనే ది బెస్ట్ ఇండస్ట్రీ అని అన్నారు. తెలుగు ప్రేక్షకులు నటీనటులను గౌరవించే విధానం తనను ఎంతో ఆకట్టుకుందని తెలిపారు. తన 47 ఏళ్ల కెరీర్‌లో అనేకమంది తెలుగు నటులతో కలిసి పని చేసే అవకాశం లభించిందని, నాగేశ్వరరావుతో కలిసి నటించడం తన అదృష్టమన్నారు. గతంలో తన మలయాళ చిత్రాలు తెలుగులో రీమేక్ అయ్యాయని, ఇప్పుడు తమ సినిమా డైరెక్ట్‌గా తెలుగులోనే విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు. 'ఎల్2: ఎంపురాన్' కోసం రెండు సంవత్సరాలు కష్టపడ్డామని మోహన్ లాల్ చెప్పారు. ఈ మూవీ 50 రోజుల ఫంక్షన్‌ను మీ అందరితో కలిసి జరుపుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాగా, ఈ చిత్రాన్ని రెండు తెలుగు రాష్ట్రాల్లో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మాత దిల్‌రాజు విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. దిల్ రాజు మాట్లాడుతూ... "లూసిఫర్ ఎంత పెద్ద హిట్ అయిందో అందరికీ తెలిసిందే. మాలీవుడ్‌లో అత్యధిక బడ్జెట్‌తో తీసిన ఈ సీక్వెల్ ఏ రేంజ్‌లో ఉందో టీజర్, ట్రైలర్ చూస్తేనే అర్థం అవుతోంది. ట్రైలర్ అలా చూస్తూనే ఉండిపోయా. ఎంతో గ్రాండియర్‌గా అనిపించింది. స్క్రీన్ మీద మోహన్ లాల్ కనిపిస్తే వావ్ అనిపిస్తుంది. పృథ్వీరాజ్ సుకుమార్ పాన్ ఇండియా డైరెక్టర్ కాబోతోన్నారు. అన్ని భాషల్లో ఈ చిత్రం పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.



# టాలీవుడ్‌పై ఆశలు పెట్టుకున్న అవికాగోర్

చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ ద్వారా దక్షిణాది ప్రేక్షకులకు ఇష్టమైన నటిగా మారింది అవికా గోర్. బాలనటిగా బుల్లితెరపై సందడి చేసిన ఈ అమ్మడు.. ఇప్పుడు హీరోయిన్‌గా వెండితెరపై అలరిస్తుంది. ఈ అమ్మడి అందాలకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. ఆ తర్వాత రాజ్ తరుణ్ నటించిన ఉయ్యాలా జంపాల సినిమాతో హీరోయిన్ గా వెండితెరకు పరిచయమైంది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సినిమా కూడా హిట్ కావడంతో వరుసగా అవకాశాలు వచ్చాయి. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సినిమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. గత కొద్దిరోజులుగా అవికా గోర్ తెలుగు సినిమాలకు దూరంగా ఉంటుంది. బాలీవుడ్ లో ఎక్కువగా ఫోకస్ పెట్టింది. అక్కడ సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక ఇప్పుడు తెలుగులో మరోసారి అదృష్టం పరీక్షించుకుంది. అది సాయి కుమార్ హీరోగా షణ్ముఖ అనే సినిమాలో నటించింది. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఆశించిన స్థాయిలో ఈ సినిమాలో ఆకట్టుకోలేకపోయింది. మరి ఈ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తుందా లేదా అన్నది చూడాలి.

# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న స్టార్ నటుడు శివరాజ్‌కుమార్



కన్నడ చక్రవర్తి, స్టార్ నటుడు శివరాజ్ కుమార్ హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నాడు. తన సతీమణితో కలిసి నేడు ఉదయం పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకున్న శివరాజ్‌కుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ సిబ్బంది ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఇక శివరాజ్ కుమార్‌ని చూసిన అభిమానులు ఆయనతో సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. ఇటీవల క్యాన్సర్ నుంచి కోలుకున్న శివన్న మళ్లీ సినిమా షూటింగ్‌లలో పాల్గొంటున్నాడు. ప్రస్తుతం ఆయన రామ్ చరణ్ నటిస్తున్న 'ఆర్‌సీ 16' ప్రాజెక్ట్‌లో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుపుకుంటుంది. ఈ సినిమాకు బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తుండగా.. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. జాన్వీ కపూర్ ఇందులో కథనాయికగా నటిస్తుండగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు.

# బాలీవుడ్ భామలపై కన్నేసిన మ్యాడ్ బాయ్స్

మ్యాడ్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల్ని అలరించిన నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ఇప్పుడు ఆ సినిమాకు సీక్వెల్ తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. బ్లాక్ బస్టర్ మ్యాడ్ మూవీకి సీక్వెల్ గా తెరకెక్కిన మ్యాడ్ స్క్వేర్ సినిమాకు కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించగా, సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను నిర్మించాడు. మార్చి 28న మ్యాడ్ స్క్వేర్ ప్రేక్షకుల ముందుకు రానున్న సందర్భంగా చిత్ర యూనిట్ ప్రమోషన్స్ వేగాన్ని పెంచింది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ మొత్తం కలిసి సరదాగా ఓ చిట్ చాట్ నిర్వహించి సరదాగా మాట్లాడుకున్నారు. చిట్ చాట్ లో భాగంగా మ్యాడ్ మూవీలో నటించిన బాయ్స్ ను డైరెక్టర్ కొన్ని ప్రశ్నలు అడిగాడు. ఇప్పుడు మీరంతా హీరోలైపోయారు కదా మీరు నెక్స్ట్ సినిమా చేయాలంటే ఏ హీరోయిన్ తో చేస్తారని డైరెక్టర్ అడిగాడు. దానికి రామ్ నితిన్ తనకు ఆలియా భట్ అంటే ఇష్టమని చెప్పగా లడ్డూ మామ కన్నీ కసూడితి పేరు చెప్పాడు. డైరెక్టర్ కళ్యాణ్ శంకర్ దీపికా పదుకొణె పేరుని చెప్పగా, సంగీత్ శోభన్ నాకు గుర్తు రావట్లేదన్నాడు. అంతమంది ఉన్నారా అని డైరెక్టర్ అనగానే వెంటనే సంగీత్, త్రిప్తి డిమ్రీ పేరు చెప్పేశాడు. నార్నే నితిన్ జాన్వీ కపూర్ పేరు చెప్పాడు. అయితే ఈ పేర్లన్నీ గమనిస్తే ఇందులో ఏ హీరో సౌత్ హీరోయిన్ పేరు చెప్పలేదు. దానికి కారణమేంటో కూడా సంగీత్ శోభన్ అదే చిట్‌చాట్‌లో తెలిపాడు. ఒకవేళ సౌత్ హీరోయిన్ల పేర్లు చెప్పామంటే వెంటనే అవి థంబ్‌నైల్స్ అయిపోతాయని అందుకే అందరూ తెలివిగా నార్త్ హీరోయిన్ల పేర్లు చెప్పామని సరదాగా చెప్పాడు. దీంతో పాటూ మరో క్రేజీ ప్రశ్న కూడా డైరెక్టర్ ఆ బాయ్స్ ను అడిగాడు. జీవితం మొత్తం మీద మీకు ఒకే సినిమా చూసే ఆప్షన్ ఉంటే ఏ సినిమా చూస్తారని అడగ్గా దానికి సంగీత్ చంటబ్బాయి సినిమా అని చెప్పగా, రామ్ నితిన్ నువ్వు నాకు నచ్చావ్ సినిమా పేరు, లడ్డు నువ్వే నువ్వే అని, నార్నే నితిన్ నాన్నకు ప్రేమతో సినిమా పేర్లు చెప్పారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. మ్యాడ్ స్క్వేర్ సినిమా మంచి సక్సెస్ అవుతుందని చిత్ర యూనిట్ మొత్తం ఎంతో నమ్మకంగా ఉంది.



# మొదటి సినిమాలో ఏ హీరోతో డేట్ చేయొద్దని రూల్ : నిధి అగర్వాల్

సవ్యసాచి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది యువ కథానాయకి నిధి అగర్వాల్. ఈ సినిమా అనంతరం మిస్టర్ మజ్ను చేసిన కూడా రెండు సినిమాలు పెద్దగా బ్రేక్‌ని అందించలేకపోయాయి. అయితే పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్‌శంకర్'తో బ్లాక్‌బాస్టర్ హిట్ కొట్టేసింది ఈ భామ. ఆ తర్వాత తెలుగుతో పాటు తమిళ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే ఈ భామ తన కెరీర్ ప్రారంభంలో జరిగిన ఒక సంఘటన గురించి తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా టైంలో హీరోతో డేట్ చేయవద్దని చిత్రయనిట్ బాండ్ రాయించుకున్నారని తెలిపింది. బాలీవుడ్ సీనియర్ నటుడు జాకీ ష్రాఫ్ తనయుడు టైగర్ ష్రాఫ్ హీరోగా నటించిన 'మున్నా మైఖేల్' సినిమాతో బాలీవుడ్‌లో నా సినీ ప్రస్థానం మొదలైంది. ఈ సినిమాకు ఒకే చెప్పిన తర్వాత చిత్రయూనిట్ నాతో ఒక కాంట్రాక్ట్‌పై సంతకం చేయించింది. ఆ కాంట్రాక్ట్‌లో సినిమాకు సంబంధించి నేను పాటించాల్సిన నియమాలు ఉన్నాయి. అందులో'నో డేటింగ్' అనే షరతు కూడా ఉంది. దానికి అర్థం సినిమా కంప్లీట్ అయ్యేవరకు నేను హీరోతో నేను డేటింగ్ చేయకుడదని. అయితే ఇది చూడాకుండా నేను సంతకం పెట్టాను. తర్వాత ఈ విషయం తెలిసి నేను చాలా షాక్ అయ్యాను. నటీనటులు ప్రేమలో పడితే పనిపై శ్రద్ధ తగ్గుతుందని టీమ్ భావించి ఉంటుంది. అందుకే ఇలాంటి నిబంధనలు జోడించి ఉంటారని అనుకున్నానంటూ నిధి చెప్పుకోచ్చింది. సినిమాల విషయానికి వస్తే.. నిధి ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో కలిసి 'హరి హర వీరమల్లు' చిత్రంలో నటిస్తుంది. ఈ చిత్రం మే 09న ప్రేక్షకుల ముందుకు రానుంది.





# చేపకళ్ల పిల్లకి తగ్గని క్రేజ్!

వెండితెరపై బాలనటిగా మంచిపేరు సంపాదించుకున్నవారిలో చాలా తక్కువ మంది హీరోయిన్స్ గా వెలిగారు. అలాంటివారిలో శ్రీదేవి .. మీనా .. రాశి లాంటి వారు కనిపిస్తారు. అలా బాలనటిగా కొన్ని సినిమాలు చేసి, ఇప్పుడు అందాల కథానాయికగా తన హవాను కొనసాగిస్తోంది ఇవాన. ఆకర్షణీయమైన కళ్లతో ఈ అమ్మాయి చేసే చూపుల గారడీకి యూత్ అంతా కూడా ఫిదా అయిపోయింది. ముఖ్యంగా 'లవ్ టుడే' తరువాత ఆమె క్రేజ్ మరింత పెరిగిపోయింది. 'లవ్ టుడే' సినిమా తెలుగులోనూ మంచి వసూళ్లను రాబట్టింది. దాంతో ఈ బ్యూటీ ఇక్కడ కూడా బిజీ అవుతుందని అంతా భావించారు. దిల్ రాజు బ్యానర్ లో ఛాన్స్ కొట్టేసింది .. కానీ ఎక్కడో తేడా కొట్టేసింది. అందువలన తెలుగు ప్రేక్షకుల నుంచి మరిన్ని మార్కులు కొట్టేసే ఛాన్స్ కోసం ఆమె వెయిట్ చేస్తోంది. యంగ్ హీరోలు .. నితిన్ .. రామ్ వంటి స్టార్ హీరోలతో జోడీకొట్టే ఛాన్స్ కోసం గట్టిగానే ట్రై చేస్తుందనే టాక్ వినిపిస్తోంది. సాధారణంగా ఇలా తమిళ ఇండస్ట్రీకి వచ్చిన వారు, పెద్దగా గ్యాప్ లేకుండానే తెలుగు సినిమా సెట్స్ పై కనిపిస్తూ ఉంటారు. కానీ ఇవాన విషయంలో అలా జరగలేదు. కుర్రాళ్లు ఈ అమ్మాయిని మరిచిపోయారేమో అనుకుంటే పొరపాటే. ఎందుకంటే ఇటీవల వచ్చిన 'డ్రాగన్' సినిమాలో తెరపై ఇవాన ఇలా మెరవగానే, కుర్రాళ్లంతా సందడి చేశారు. ఇక్కడ ఈ బ్యూటీకి ఎంతమాత్రం క్రేజ్ తగ్గలేదని అర్థమవుతుంది. చూడాలి మరి ఈ సుందరి ప్రయత్నాలు ఫలించి ఇక్కడ గట్టి పోటీ ఇస్తుందేమో